లక్ష్యం
సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపధ్యంలో వెనుకుబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్వ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
కె. శ్యామ్ రీజనల్ మేనేజర్, సెల్: 63042 20819
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక

లక్ష్యం
సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపధ్యంలో వెనుకుబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్వ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
కె.శ్యామ్, రీజనల్ మేనేజర్ సెల్ : 63042 20819

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:321 మంగళవారం 13-1-2026 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

# చంద్రబాబు తన జీవితాన్ని

## ప్రజా శ్రేయస్సుకు అంకితం చేశారు : కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

- హైవే నిర్మాణంలో ప్రపంచ రికార్డులు గర్వకారణం
- బీకేవీకి అమరావతి-బెంగుళూరు కారిడార్ పేరు పెట్టండి: సీఎం చంద్రబాబు
- సీఎం చంద్రబాబు నాయకత్వంలో వేగంగా పనులు
- బీకేవీ గిన్నీస్ రికార్డు వర్చువల్ కార్యక్రమానికి వర్చువల్‌గా హాజరైన సీఎం, కేంద్రమంత్రి







**అమరావతి, జనవరి 12 (లక్ష్యం న్యూస్)**
కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ నాయకత్వంలో రహదారుల నిర్మాణంలో ప్రపంచ స్థాయిలో రికార్డులను సాధించటం గర్వకారణమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. బెంగుళూరు- విజయవాడ ఎకనామిక్ కారిడార్‌లో నాలుగు గిన్నీస్ రికార్డులు సాధించడంపై సత్యసాయి జిల్లాలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...'మంత్రులు, కార్యదర్శులు, జిల్లా కలెక్టర్ల అందరితో కలిసి ఈ ఉమ్మడి విజయంలో వర్చువల్‌గా పాల్గొంటున్నాం. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పనిచేసే వేగం, సామర్థ్యం దేశంలో అందరికీ పరిచయమే. రాజ్ పథ్ ఇన్ ఫ్రా కామ్ సంస్థను కూడా ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. వేగంగా అత్యంత పొడవైన బిటుమిన్‌తో కూడిన 6 లేన్ల జాతీయ రహదారిని వేగంగా నిర్మించి గిన్నిస్ రికార్డును సాధించారు. 10,655 మెట్రిక్ టన్నుల బిటుమిన్ కాంక్రీట్ నిరంతరాయంగా వేస్తూ మరో ప్రపంచ రికార్డు సాధించారు. జనవరి 6 నుంచి 11 వరకూ ఏక బిగిన 52 కిలోమీటర్ల మేర 6 లేన్ కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మించారు. అలాగే 84.4 కిలోమీటర్ల నాలుగు లేన్ల రహదారిని నిర్మించిన రికార్డును తిరగ రాశారు. గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్‌వేలు 10 వేల కిలోమీటర్ల మేర వేగంగా చేపడుతున్నారు. అమరావతి నుంచి బెంగుళూరు కు నేరుగా రోడ్డును వేయాలని నిర్ణయించాం. కొత్తగా నిర్మిస్తున్న ఈ కారిడార్ కు అమరావతి బెంగుళూరు రోడ్డుగా దీనిని పేరు పెట్టాలని కోరుతున్నాను. బృందంగా పనిచేసి విజయం సాధించిన అందరికీ అభినందనలు తెలియచేస్తున్నాను' అని సీఎం అన్నారు. నేషనల్ హైవే ప్రాజెక్టులు చేపట్టేందుకు ఏపీ నుంచి పూర్తి సహకారం : కేంద్రమంత్రిభగవాన్ సత్యసాయి ఆశీర్వాదంతో బెంగళూరు-విజయవాడ కారిడార్ నిర్మాణంలో ప్రపంచ రికార్డులను సాధించగలిగామని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. 'సత్యసాయి జిల్లాలో బెంగుళూరు-విజయవాడ ఎకనామిక్ కారిడార్ నిర్మాణంలో 4 గిన్నీస్ రికార్డులు సాధించటంపై అందరికీ అభినందనలు తెలియజేస్తున్నా. ఎక్కడా నాణ్యతలో రాజీ లేకుండా వేగంగా జాతీయ రహదారుల నిర్మాణం చేపట్టేందుకు నిరంతరం కృషి చేస్తున్నాం. కొత్త ఆవిష్కరణల ద్వారా జాతీయ రహదారుల నిర్మాణం చేపట్టేందుకు ప్రయత్నం చేస్తున్నాం. వరిగడ్డి ద్వారా బిటుమిన్ తయారీకి సంబంధించి కొత్త ఆవిష్కరణ చోటు చేసుకుంది. దానిని ఉపయోగించటంలో ఏపీ కూడా భాగస్వామి కావాలని కోరుతున్నాను. నైపుణ్యం, ఆవిష్కరణలు, మేధోపరమైన ఆలోచనలు నాణ్యత పెంచి వ్యయాన్ని తగ్గించాలి.

# 2026లోనూ

## ఉత్తమ ఫలితాలే సాధిద్దాం

- స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సుతో బెస్ట్ రిజల్ట్స్
- పెట్టుబడులకు అత్యుత్తమ గమ్యస్థానం ఏపీ
- 16 శాతం వృద్ధి రేటు లక్ష్యంగా కార్యాచరణ
- విద్యుత్ కొనుగోలు ధరను యూనిట్‌కు రూ.1.19 తగ్గించటం లక్ష్యం
- ఈ ఏడాదిలోనే ల్యాండ్ రికార్డుల పూర్తి ప్రక్షాళన
- వీబీ జీ రామ్‌జీ ఉపాధి హామీ సమర్ధ వినియోగంతో కమ్యూనిటీ ఆస్తుల పెరుగుదల
- గత పాలకులది తిరుమల పవిత్రను దెబ్బతీసే కుట్ర
- తిరుమలలో మద్యం బాటిళ్లు పెట్టి దుర్మార్గానికి పాల్పడ్డారు
- మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్లతో సమీక్షా సమావేశంలో సీఎం చంద్రబాబు




**అమరావతి, జనవరి 12 (లక్ష్యం న్యూస్)**
సవాళ్లను అధిగమించి 2025లో సాధించిన ఫలితాలకు మించి ఈ ఏడాది అత్యుత్తమ ఫలితాలు సాధించేలా మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విధ్వంసమైన వ్యవస్థలను గాడిన పెట్టి సుపరిపాలన అందిస్తున్నామని అన్నారు. 2025 ఏడాదిలో మంచి ఫలితాలతో ప్రజల ఆశల్ని నిలబెట్టి విశ్వాసాన్ని మళ్లీ నింపామని తెలిపారు. ఈ ఏడాది కూడా మరింత కష్టించి పని చేద్దామని పిలుపునిచ్చారు. రాష్ట్ర సచివాలయంలోని 5వ బ్లాకులో మంత్రులు, సెక్రటరీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్లు వర్చువల్‌గా హాజరయ్యారు. సంక్షేమ పాలనకు మరొక మైలురాయిగత ప్రభుత్వ విధానాలతో కనీసం అప్పు తీసుకునే వెసులుబాటు కూడా లేని పరిస్థితి నుంచి సూపర్ సిక్స్ ద్వారా సంక్షేమం, అభివృద్ధిని వేగంగా చేయగలిగామని సీఎం చంద్రబాబు అన్నారు. 'తల్లికి వందనం ద్వారా రూ.10,090 కోట్లను 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాలకు వేశాం. స్త్రీశక్తి ద్వారా 3.5 కోట్ల ప్రయాణాలు మహిళలు చేశారు. దీని కోసం ఇప్పటి వరకూ రూ.1114 కోట్లు వ్యయం చేశాం. అన్నదాత సుఖీభవ ద్వారా 46 లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు జమ చేశాం. దీపం 2.0 ద్వారా 2 కోట్ల సిలిండర్లను ఇప్పటికి పంపిణీ చేయగలిగాం. దీనికి రూ.2684 కోట్లు వ్యయం చేశాం. ఏడాదిన్నరలో రూ.50 వేల కోట్ల మేర సామాజిక పెన్షన్లను అందించటంలో సంక్షేమంలో కొత్తమైలు రాయిని సాధించాం. 70 వరకూ పెద్ద పథకాలు, కార్యక్రమాలు, పనులు చేశాం. సంక్షేమ పాలనలో మరో మైలురాయిని దాటాం' అని సీఎం అన్నారు. పోలవరం పూర్తైతే ఏ రాష్ట్రమూ పోటీ పడలేదుగత పాలకులు అమరావతిని స్మశానం, ఎడారని ఎగతాళి చేశారని, కానీ ఇదొక స్ఫూర్తిదాయక ప్రాజెక్టు అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాజధాని అభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తున్నాం అని అన్నారు.


# భక్తుల మనోభావాలపై జగన్ దండయాత్ర చేస్తున్నాడు

- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంతృప్తే లక్ష్యంగా పనిచేస్తోంది.
- ఏపీని దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు సీఎం చంద్రబాబు నిరంతరం శ్రమిస్తున్నారు.
- గతంలో గోబెల్స్ ప్రచారం గురించి విన్నాం.. ఇప్పుడు అబద్ధాలతో 'జగన్ బెల్స్' ప్రచారం చూస్తున్నాం.
- రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా జగన్ అండ్ టీమ్ విషం చిమ్ముతోంది.
- వెంకటేశ్వర స్వామిని నల్లరాయి అని కించపరిచిన భూమన.. ఇప్పుడు నామాలు పెట్టుకుని మొసలి కన్నీరు కారుస్తున్నారు.
- రాష్ట్ర ఆదాయానికి కీలకమైన ఆధ్యాత్మిక పర్యాటక రంగాన్ని దెబ్బతీయాలని వైసీపీ కంకణం కట్టుకుంది.
- సమాచార శాఖ, గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



**మంగళగిరి(లక్ష్యం న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, గత ప్రభుత్వ హయాంలో దెబ్బతిన్న వ్యవస్థలను బాగు చేసే పనిలో ప్రభుత్వం నిమగ్నమైందని సమాచార శాఖ, గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజల సంతృప్తే లక్ష్యంగా ఈ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ప్రయత్నిస్తున్నారు. రాష్ట్ర గ్రోత్ రేట్ (+తాఞా)తలసరి ఆదాయం పెంచడంపై ముఖ్యమంత్రి గారు నిరంతరం మంత్రులు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, ఉన్నతాధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ దిశానిర్దేశం చేస్తున్నారు. వంద ఎలుకలు తిన్న పిల్లి కాశీ యాత్రకు వెళ్ళినట్లు, "దెయ్యాలు వేదాలు వల్లించినట్లు" వైకాపా నాయకుల మాటలు ఉన్నాయని ఎద్దేవా చేశారు. వారు చెప్పే అబద్ధాలు చూస్తుంటే ఆ సామెతలు కూడా తలదించుకోవాల్సి వస్తుందన్నారు. అబద్ధాలను ప్రచారం చేయడంలో గతంలో 'గోబెల్స్' పేరు ఉండేదని, కానీ జగన్ గారి టీమ్ తీరు చూస్తుంటే ఇప్పుడు 'జగన్ బెల్స్' అని పిలవాల్సి వస్తుందని విమర్శించారు. ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే, అసెంబ్లీకి వచ్చి సమస్యల మీద పోరాడాల్సింది పోయి, కేవలం బురద చల్లడానికే ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు.

# నారావారిపల్లె కు సీఎం చంద్రబాబు



**- కుటుంబ సమేతంగా సంక్రాంతి సంబరాల్లో పాల్గొననున్న సీఎం నేటి నుంచి నాలుగు రోజుల పాటు స్వగ్రామంలో సీఎంరేపు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్న సీఎం**

**అమరావతి, జనవరి 12 లక్ష్యం న్యూస్** సంక్రాంతి వేడుకల్లో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన స్వగ్రామం నారావారిపల్లెకు వెళ్లారు. ఏటా కుటుంబ సభ్యులు, గ్రామస్థులతో కలిసి సంక్రాంతి పండుగ జరుపుకునే సీఎం చంద్రబాబు...ఈ ఏడాది కూడా స్వగ్రామానికి చేరుకున్నారు. సోమవారం మంత్రులు, సెక్రటరీలు, కలెక్టర్లతో సచివాలయంలో సమీక్షా సమావేశం అనంతరం సాయంత్రం నారావారిపల్లెకు చేరుకున్నారు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, నేతలతో కలిసి రేపు సంక్రాంతి సంబరాల్లో పాల్గొంటారు. మంగళవారం నారావారిపల్లెతో పాటు తిరుపతిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడంతో పాటు శంకుస్థాపనలు చేస్తారు.

ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు...

శంకుస్థాపనలుమంగళవారం ఉదయం 8 గంటలకు గ్రామంలోని టీటీడీ కళ్యాణ మండపం ప్రాంగణంలో నిర్వహించే సంక్రాంతి సంబరాల్లో సీఎం పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం శేషాచల లింగేశ్వర స్వామి దేవస్థానం వద్దకు సీఎం చంద్రబాబు వెళ్లనున్నారు. రూ.70 లక్షలతో ఎ-రంగంపేటభీమవరం రోడ్డు నుంచి శేషాచల లింగేశ్వర స్వామి ఆలయం వరకు నిర్మించిన రహదారిని ప్రారంభిస్తారు.

# జగన్ అవగాహన రాహిత్యం...

**మంగళగిరి (లక్ష్యం న్యూస్)**
ముఖ్యమంత్రి ఎక్కడ కూర్చొంటే అదే, రాజధాని అని జగన్ వ్యాఖ్యానించడం అతని అవగాహన రాహిత్యంకు నిదర్శనమని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయం, మంగళగిరిలో మాట్లాడిన ఆయన.. "అమరావతి" అనే పేరు పలకడానికి జగన్ మనసు పూర్తిగా అంగీకరించడం లేదన్నారు. జగన్ వ్యాఖ్యలకు రాష్ట్ర ప్రజలతో పాటు సాక్షి విలేకరులు సైతం నవ్వుతున్నారని పేర్కొన్నారు. 2014 మార్చి నెలలో ఆంధ్రప్రదేశ్ రీ ఆర్గనైజేషన్ యాక్ట్ పార్లమెంట్ లో ప్రవేశపెట్టినప్పుడు జగన్ కాంగ్రెస్ ఎంపీగా రాజధానికి అనుకూలంగా ఓటు వేశారని పేర్కొన్నారు. నాడు సోనియా గాంధీ సమక్షంలో అనుకూలంగా ఓటు వేసి నేడు వ్యతిరేకించడం దారుణమని పేర్కొన్నారు. "ఆంధ్రప్రదేశ్ రీ ఆర్గనైజేషన్ యాక్ట్" చట్టం చేసి అందులో సెక్షన్ 5(2) ప్రకారం కొత్త రాజధాని ఉండాలని, అంత వరకు సెక్షన్ 5(1) ప్రకారం హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉంటుందని అందులో సారాంశమని తెలిపారు. సెక్షన్ 6 ప్రకారం రాజధానికై "ఎక్స్ పర్ట్ కమిటీ" కేంద్రమే వేసిందని పేర్కొన్నారు. ఆరు నెలల్లో నూతన రాజధాని నిర్ణయించుకోవాలని ఆ కమిటీ సూచించిందని పేర్కొన్నారు. సెక్షన్ 94(3) ప్రకారం కేంద్ర ప్రభుత్వం రాజధాని నిర్మాణానికి పూర్తిగా సహకరించాలని పేర్కొన్నారు. అందులో హైకోర్టు, అసెంబ్లీ, సచివాలయం గురించి స్పష్టంగా పేర్కొన్నట్లు తెలిపారు. అదే చట్టంలో రాజధాని నిర్మాణం కోసం అవసరమైతే అటవీ భూములను కూడా " డీ నోటిఫై" చేసి రాజధాని ఏర్పాటు చేసుకోవచ్చని చెప్పినట్లు గుర్తు చేశారు. తల లేనిదే మనిషి లేడు రాజధాని లేనిదే రాష్ట్రం లేదని జగన్ గ్రహించాలని సూచించారు. అమరావతిపై జగన్మోహన్ రెడ్డికి అంత ద్వేషం ఎందుకో అర్థం కావడం లేదన్నారు. జగన్ కావాలనే కుల, మత, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టాలని సూచిస్తున్నారని పేర్కొన్నారు. అమరావతి 175 నియోజక వర్గాల అభివృద్ధిరాజధాని అమరావతి " సెల్ఫ్ ఫైనాన్సింగ్ రాజధాని " రైతులు ఇచ్చిన భూములే రాజధాని నిర్మాణానికి పెట్టుబడులని తెలిపారు. రాష్ట్రమంతా వదిలి అమరావతికి మాత్రమే రూ.3లక్షల కోట్లు ఖర్చు పెడుతున్నారనే జగన్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. జగన్ కావాలనే మిగతా జిల్లాల ప్రజలను రెచ్చగొట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. అమరావతి అభివృద్ధితో రాష్ట్రంలో ఉన్న 175 నియోజక వర్గాల అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. రాష్ట్ర యువతకు కల్ప తరువుగా మారుతుందని వ్యాఖ్యానించారు. రేపటి రాష్ట్ర ప్రగతికి కామ ధేనువుగా మారుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ గారు నిరంతరం శ్రమిస్తున్నారని గుర్తు చేశారు. రాజధాని అంశం గురించి వైసీపీ పార్టీలో ఉన్న బుగ్గనా, అంబటి రాంబాబు లాంటి ఉన్నత చదువులు చదివిన వాళ్ల ముందుకు వచ్చి మాట్లాడాలని సూచించారు.లిరాజ్యాంగంపై జగన్ కు కనీస అవగాహన లేదు లిజగన్ భారత రాజ్యాంగంపై పూర్తిగా చదివి అవగాహన చేసుకొని మాట్లాడని సూచించారు. రాజ్యాంగంలో రాజధాని ప్రస్తావన లేదనడం జగన్ అమాయకత్వాన్ని తెలియజేస్తుందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర మరియు ఉమ్మడి జాబితాలో పొందుపరచని అంశాలు, పార్లమెంట్ పరిధిలోకి వస్తాయని జగన్ తెలుసుకోవాలని సూచించారు. జగన్ విధానాలు పిచ్చి తుగ్లక్ మాదిరి ఉన్నాయని ఆక్షేపించారు. నాగరికతలు ఎక్కడ వెలిశాయో జగన్ తెలుసుకోవాలిఅమరావతి కృష్ణా నది తీరాన్నా నిర్మిస్తున్నారని అంటున్న జగన్.. ప్రపంచ నాగరికతలు ఎక్కడ వెలిశాయో తెలుసుకోవాలని హితవు పలికారు. ఇవాళ దేశ రాజధాని ఢిల్లీ యమునా, కోల్ కత్తా హుగ్లీ , పాట్న గంగా , హైదరాబాద్ మూసి నది ఒడ్డునే నిర్మించారనే వాస్తవం తెలుసుకోవాలన్నారు. అలానే లండన్ లాంటి ప్రఖ్యాత నగరాలు కూడా నది తీరాన్నే అభివృద్ధి చెందినట్లు గుర్తు చేశారు. రాష్ట్ర అభివృద్ధికి జగన్ ఆయన బృందం రాచపుండు మాదిరిగా తయారయ్యారని విమర్శించారు. లిఅమరావతి రైతులపై దాడులు ఇంకా మరిచిపోలేదు లిఅమరావతీ ఉద్యమంలో గర్భిణీ మహిళ పొత్తి కడుపులో ఎగిరి బూటు కాళ్లతో తన్నించిన నీచ చరిత్ర వైసీపీ పార్టీదని మండిపడ్డారు. అలాంటి పార్టీకి రాష్ట్ర ప్రజలు ఓటు వేసి కొరివితో కోరి తల గోక్కుంటారా అని వ్యాఖ్యానించారు.




# ఆంధ్రప్రదేశ్ యువతకు బాబు వెన్నుపోటు


**తాడేపల్లి(లక్ష్యం న్యూస్)**
యువత ఏకాగ్రత, లక్ష్యంతో కృషి చేస్తే దేశం బలపడుతుందని స్వామి వివేకానంద నమ్మారని.. కానీ, ఆంధ్రప్రదేశ్‌లో యువత మాత్రం అందుకు భిన్నంగా దుర్భర పరిస్థితుల్ని ఎదుర్కొంటోందని వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా చంద్రబాబు మోసాలను ప్రస్తావిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనలో 8 త్రైమాసికాలకు గానూ ఫీజు రీయింబర్స్‌మెంట్లు, రూ.4,900 కోట్ల విద్యా దీవెన,



# నారావారిపల్లె కు సీఎం చంద్రబాబు

(మొదటిపేజీ తరువాయి )

నారావారిపల్లెలో 33/11 కేవీ సెమీ ఇండోర్ సబ్ స్టేషన్, రూ.1.4 కోట్లతో పరిశ్రమల అవసరాలకు తగినట్టుగా యువతకు శిక్షణ ఇచ్చేలా నిర్మించిన స్కిల్ బిల్డింగ్ సెంటర్, సంజీవని ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. ఇక తిరుపతిలో రూ.45 లక్షలతో నిర్మించిన శ్రీ వేంకటేశ్వర రామ్‌నారాయణ్ రుయా ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్ అటెండెంట్ అమీనిటీస్ కాంప్లెక్స్, ఎస్వీ యూనివర్సిటీలో రూ.7.5 కోట్లతో నిర్మించిన బాయ్స్ హాస్టల్, రూ.5 కోట్లతో నిర్మించిన గర్ల్స్ హాస్టల్‌ను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. మూలపల్లిలో నీటి సరఫరాకు సంబంధించి నీవా బ్రాంచ్ కెనాల్ నుంచి కల్యాణి డ్యామ్‌కు, మూలపల్లి చెరువుతో పాటు మరో 4 చెరువులకు నీటిని తరలించేలా రూ.126 కోట్లతో చేపట్టే ప్రాజెక్టుకు, రూ.10 లక్షలతో పశువుల వసతి సముదాయానికి శంకుస్థాపన చేస్తారు. ఎస్వీ యూనివర్సిటీలో పరిశోధన, ఆవిష్కరణలకు ఊతం ఇచ్చేలా రూ.6 కోట్లతో సెంట్రలైజ్డ్ అడ్వాన్స్డ్ పరిశోధన ల్యాబ్స్, విద్యా మౌలిక వసతుల్లో భాగంగా రూ.5.03 కోట్లతో అకడమిక్ బిల్డింగ్ 2వ అంతస్తుకు, రూ.2.91 కోట్లతో చేపట్టే కాంపౌండ్ వాల్ నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారు. నాగాలమ్మకు ప్రత్యేక పూజలు15వ తేదీన తమ గ్రామ దేవతైన నాగాలమ్మ గుడికి కుటుంబ సమేతంగా సీఎం చంద్రబాబు వెళ్తారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అదే రోజున నారావారిపల్లె నుంచి అమరావతికి చేరుకుంటారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు తన స్వగ్రామం నారావారిపల్లెకు చేరుకున్నారు. ఎమ్మెల్యేలు, నేతలు, కార్యకర్తలు, అధికారులు సీఎంకు స్వాగతం పలికారు. తనకు సమస్యలు చెప్పుకునేందుకు వచ్చిన వారి వద్దకు వెళ్లి ముఖ్యమంత్రి వినతులను తీసుకున్నారు.

## సూర్యలంక బీచ్‌ను ఏరియల్ వ్యూ..



(మొదటిపేజీ తరువాయి )

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ గారు సూర్యలంక బీచ్‌ను ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలతో సూర్యలంక బీచ్‌ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు స్వదేశీ దర్శన్ 2.0 కింద రూ.97 కోట్లను కేంద్రం విడుదల చేసింది. షాపింగ్ స్ట్రీట్, పార్కింగ్ సదుపాయాలు, అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్, టూరిస్ట్ ఇన్ఫర్మేషన్ బిల్డింగ్ పనులు చేపట్టారు. వీటితో పాటు సూర్యలంక ఎక్స్‌పీరియన్స్ జోన్ కూడా ఏర్పాటు చేయనున్నారు. ఈ నేపథ్యంలో హెలికాప్టర్‌లో నారావారిపల్లె వెళ్తున్న సమయంలో ఈ ప్రాంతాన్ని సీఎం, మంత్రి లోకేష్ పరిశీలించారు.

## జగన్ అవగాహన రాహిత్యం...

(మొదటిపేజీ తరువాయి )

జగన్ అధికారంలోకి వస్తాననడం కల అని.. ఈ సారి వచ్చిన ఆ 11 సీట్లు కాస్తా సున్నా సీట్లకు పడిపోవడం ఖాయమని జోస్యం చేశారు. వచ్చే పార్లమెంట్ సమావేశంలో అమరావతి చట్ట బద్ధ హోదా వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆంధ్రులు గర్వించే రాజధానిగా అమరావతిని అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. అమరావతికి వ్యతిరేకంగా 2015లోనే సుప్రీం కోర్టుకు వెళ్లి మొట్టికాయాలు తిన్న జగన్.. మరల ఇప్పుడు అమరావతిపై కోర్టుకు వెళ్తే.. మళ్లీ జగన్ కు మొట్టి కాయలే మిగులుతాయని దుయ్యబట్టారు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ రాజధాని అని తెలిసిన తరువాత, బ్యాంక్ గ్యారెంటీ కేంద్రం ఇస్తుండగా.. జగన్ ప్రపంచ బ్యాంక్ కు తప్పుడు ఉత్తరాలు రాయడం ఇకనైనా మానుకోవాలని హితావు పలికారు. ఒక్కసారి జగన్ అతని బృందం అమరావతి రాజధానిలో జరుగుతున్న వివిధ పనులు సందడి వచ్చి చూడాలని, పనుల తీరు చూసిన తరువాత జగన్ వ్యాఖ్యానిస్తే.. మంచిదని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రఫ్ఫా రఫ్ఫా వ్యాఖ్యలను వర్ల రామయ్య తీవ్రంగా ఖండించారు. వీధి రౌడీ మాదిరి జగన్ కాంట్రాక్టరులను బెదిరిస్తున్నారని విమర్శించారు. పీపీపీ మోడల్ లో వైద్య కళాశాలలు నిర్మిస్తే ఏ యాక్ట్ ప్రకారం కాంట్రాక్టరులను జైలకు పంపిస్తాడో చెప్పాలన్నారు. జగన్ బెదిరింపులకు భయపడే స్థితిలో ఎవరు లేరని ధ్వజమెత్తారు.

# ఆంధ్రప్రదేశ్ యువతకు బాబు వెన్నుపోటు

(మొదటిపేజీ తరువాయి )

రూ2,200 కోట్ల వసతి దీవెన బకాయిలు పేరుకుపోయాయని.. అలాగే నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి (మేనిఫెస్టో వాగ్దానం) చొప్పున 2 సంవత్సరాలుగా చెల్లింపులు లేవని గుర్తు చేశారు. ఆన్‌లైన్ సర్టిఫికేషన్ కోర్సులు నిలిపివేత గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ మోసం ద్వారా యువతను తమ లక్ష్యాలను సాధించకుండా అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. ఏపీలో కూటమి పాలన పరిస్థితులు యువత భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేసిన వైఎస్ జగన్.. మేనిఫెస్టో వాగ్దానాలను ఉల్లంఘించి చంద్రబాబు యువతకు వెన్నుపోటు పొడిచారని మండిపడ్డారు. ఇకనైనా మేల్కొని యువత తమ లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన సహకారం అందించాలని.. వివేకానందుడి ప్రముఖ సూక్తిని ఒకదానిని ప్రస్తావిస్తూ చంద్రబాబు ప్రభుత్వానికి వైఎస్ జగన్ హితవు పలికారు.

## చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ని ఎయిమ్స్‌కు తరలింపు

విజయవాడ (లక్ష్యం న్యూస్)

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని చికిత్స నిమిత్తం విజయవాడ నుంచి మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించారు. నరాల సంబంధిత వ్యాధితో ఇబ్బంది పడుతున్న చెవిరెడ్డి అభ్యర్థన మేరకు పోలీసులు తక్షణమే చర్యలు తీసుకుని వైద్య సహాయం అందించేందుకు ఆసుపత్రికి తరలించారు. విజయవాడ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న చెవిరెడ్డి గత కొంత కాలంగా ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. ఎయిమ్స్‌లో న్యూరాలజీ విభాగానికి చెందిన నిపుణ వైద్యులు ఆయనకు సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహిస్తూ చికిత్స అందిస్తున్నారు. ఈ సందర్భంగా వైయస్ఆర్‌సీపీ నేతలు మాట్లాడుతూ, ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేసిన చెవిరెడ్డి నేడు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నా ధైర్యంగా నిలబడుతున్నారని తెలిపారు. రాజకీయ జీవితంలో అనేక ఒత్తిడులు ఎదుర్కొన్నా, ప్రజాసేవే ధ్యేయంగా ముందుకు సాగిన నాయకుడిగా ఆయనకు ప్రజల్లో విశేష గౌరవం ఉందని పేర్కొన్నారు. అన్యాయాలపై నిలబడే ప్రతి సందర్భంలో చెవిరెడ్డి ముందుంటారని, ప్రజల సమస్యల కోసం తన ఆరోగ్యాన్నే లెక్కచేయకుండా పనిచేశారని పార్టీ శ్రేణులు గుర్తు చేస్తున్నాయి. ప్రస్తుతం ఆయన త్వరగా కోలుకోవాలని పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఆకాంక్షిస్తూ ప్రార్థనలు చేస్తున్నారు.

# చంద్రబాబు తన జీవితాన్ని

## ప్రజా శ్రేయస్సుకు అంకితం చేశారు : కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

(మొదటిపేజీ తరువాయి )

అదే సమయంలో పర్యావరణాన్ని కాపాడుతూ కాలుష్య రహిత విధానాలు అవలంబించాల్సి ఉంది. అందుకే జాతీయ రహదారుల సంస్థలో ఈ గిన్నీస్ వరల్డ్ రికార్డులను సాధించగలిగాం. నిరంతరం అభివృద్ధి, విజన్ దిశగానే చంద్రబాబు ఆలోచనలుఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో వేగంగా పనులు చేపట్టేందుకు ఆస్కారం కలిగింది. జాతీయ రహదారుల ప్రాజెక్టులను చేపట్టేందుకు పూర్తి సహకారం ఏపీ ప్రభుత్వం నుంచి అందుతోంది. వాస్తవానికి ఈ కార్యక్రమంలో స్వయంగా పాల్గొనాల్సి ఉన్నా వివిధ కారణాల వల్ల ప్రత్యక్షంగా హాజరు కాలేక పోయాను. ప్రస్తుతం భారత్ అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థ, రవాణా వ్యయాన్ని గణనీయంగా




తగ్గించాల్సి ఉంది. రవాణా వ్యయం 9 శాతం కంటే తక్కువగా పరిమితం అయ్యేలా మనం అంతా పనిచేయాల్సి ఉంది. లాజిస్టిక్స్ వ్యయం తగ్గటం ద్వారా మెరుగైన ఫలితాలను, వృద్ధిని సాధించేందుకు వీలు కలుగుతుంది. బెంగుళూరు-విజయవాడ మార్గంలో ప్రయాణ సమయం కూడా గణనీయంగా తగ్గుతుంది. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ప్రతిపాదనల్ని ఆమోదించేందుకు మేం సర్వదా సిద్ధం. ముఖ్యమంత్రి చంద్రబాబు తన జీవితాన్ని ప్రజల శ్రేయస్సు కోసం, రాష్ట్ర అభివృద్ధికి అంకితం చేస్తూ పనిచేస్తారు. నిరంతరం అభివృద్ధి, విజన్ దిశగానే ఆయన ఆలోచనలు ఉంటాయి. రికార్డులను సాధించటంలో సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను' అని నితిన్ గడ్కరీ అన్నారు.

# 2026లోనూ ఉత్తమ ఫలితాలే సాధిద్దాం

(మొదటిపేజీ తరువాయి )

'పోలవరం అత్యద్భుతమైన ప్రాజెక్టు, ఈ ప్రాజెక్టు పూర్తి అయితే దక్షిణ భారత్‌లో ఏ రాష్ట్రమూ మనతో పోటీ పడలేదు. ప్రతీ ఏటా 3 వేల టీఎంసీల మేర నీరు వృధాగా సముద్రంలోకి వెళ్తోంది. పట్టి సీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీరు ఇవ్వటం ద్వారా శ్రీశైలంలోని నీటిని పొదుపు చేసి రాయలసీమకు ఇస్తున్నాం. నల్లమల సాగర్ ద్వారా రాయలసీమ, ప్రకాశం తదితర ప్రాంతాలకు నీరు ఇచ్చే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టు ద్వారా ఎవరికీ నష్టం లేదు. ఎగువ నుంచి వదిలిన నీళ్లు పోలవరం నుంచి నల్లమల సాగర్ కు తీసుకెళ్లి వాడుకుంటే తప్పేంటి. పోలవరంలో మిగిలిన నీళ్లు తెలంగాణా రాష్ట్రం కూడా వినియోగించుకునే అవకాశం ఉంటుంది. తెలంగాణ ప్రాజెక్టులు కట్టినప్పుడు నేనెప్పుడు అడ్డు చెప్పలేదు. రెండు తెలుగు రాష్ట్రాలూ గోదావరి జలాలను సమర్ధంగా వినియోగించుకోవచ్చు. పుష్కరాల్లోగా పోలవరం ప్రాజెక్టును నిర్మించి జాతికి అంకితం చేస్తాం' అని అన్నారు. త్వరలో భోగాపురం విమానాశ్రయం జాతికి అంకితంవిజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మిస్తున్న ఎయిర్ పోర్టును త్వరలోనే జాతికి అంకితం చేస్తామని సీఎం స్పష్టం చేశారు. కేంద్ర సాయంతో విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.12 వేల కోట్ల రాబట్టి కాపాడుకున్నామని అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల సెంటిమెంట్ ఆ ప్లాంట్ ను నిలబెట్టి తీరుతామని ఉద్ఘాటించారు. 'దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం పెట్టుబడులు ఏపీకే వచ్చాయి. పెట్టుబడులకు డెస్టినేషన్ గా ఆంధ్రప్రదేశ్ మారింది. సీఐఐ ద్వారా చేసుకున్న ఒప్పందాలు అన్నీ సాకారం అయితే 16 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. ఎస్ఐపీబీ ద్వారా 8.74 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం కూడా ఇచ్చాం. వీటి ద్వారా కూడా పెద్ద ఎత్తున ఉద్యోగాలు వస్తాయి. గూగుల్ కూడా 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులతో ఏఐ డేటా సెంటర్ ను విశాఖలో ఏర్పాటు చేస్తోంది. రాష్ట్రానికి పెట్టుబడులు రావటంలో కృషి చేసిన అధికారులు, ప్రభుత్వ విభాగాలను అభినందిస్తున్నాను. అమరావతిలో క్వాంటం వ్యాలీకి త్వరలో ఫౌండేషన్ వేస్తాం. ఆరు నెలల్లో క్వాంటం కంప్యూటర్ ఇక్కడి నుంచి పనిచేస్తుంది. విద్యుత్ కొనుగోలు ధరను గణనీయంగా తగ్గించగలిగాం. భవిష్యత్తులో రూ.1.19 పైసల మేర యూనిట్ కొనుగోలు ధర తగ్గించటం లక్ష్యంగా పనిచేస్తున్నాం. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా అన్ని రిజర్వాయర్‌లలోనూ 970 టీఎంసీలను నింపగలిగాం. రాయలసీమలోనూ పెద్ద ఎత్తున నీటిని నిలిపాం' అని అన్నారు. కమ్యూనిటీ ఆస్తులు పెరుగుతాయి12 శాతానికి




పైగా గత ఏడాది వృద్ధి సాధించామని, ఈసారి రెండో త్రైమాసికంలోనే 11.28 గ్రోత్ రేట్ సాధించామని సీఎం చంద్రబాబు అన్నారు. మన లక్ష్యం 16 శాతం వృద్ధి రేటు. దానికి అనుగుణంగా పనిచేయాలని కోరుతున్నాను. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గేర్ మార్చి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం తీసుకువచ్చాం. అలాగే పౌర సేవల్లో కూడా స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సు సాధించగలిగితే 2026లో మరింత మంచి ఫలితాలు సాధించవచ్చు. పట్టా దారు పాస్ పుస్తకాలను రాజ ముద్రతో జారీ చేస్తున్నాం. గతంలో ఫోటోలు వేసుకుని ఇష్టానుసారంగా వ్యవహరించారు. రెవెన్యూ రికార్డులను ప్రక్షాళన చేస్తున్నాం. అలాగే రీసర్వే ప్రక్రియను కూడా వేగంగా చేపడుతున్నాం. గతంలో ఎన్టీఆర్ మునసబు, కరణాల వ్యవస్థను రద్దు చేసి రెవెన్యూ విభాగాన్ని ప్రక్షాళన చేశారు. ఈ 2026 ఏడాదిలో ల్యాండ్ రికార్డులను పూర్తిగా ప్రక్షాళన చేస్తాం. రిజిస్ట్రేషన్ విభాగంలోనూ పూర్తి పారదర్శకంగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నాం. టెక్నాలజీ వినియోగించుకుని పూర్తి పారదర్శకంగా ఈ వ్యవస్థను మారుస్తాం. ప్రభుత్వ కార్యాలయాల్లో వేగంగా దస్త్రాలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. వీబీ జీ రామ్ జీ ఉపాధి హామీ చట్టాన్ని సమర్ధంగా వినియోగించుకోవాలి. తద్వారా కమ్యూనిటీ ఆస్తులు మరింతగా పెరిగే అవకాశం ఉంటుంది' అని సీఎం అభిప్రాయపడ్డారు. దేవుడితో రాజకీయాలు బాధాకరందేశంలో 25 ఏళ్ల క్రితమే పీపీపీ విధానంలో జాతీయ రహదారుల నిర్మాణం ప్రారంభమైందని, ఇవాళ గిన్నీస్ రికార్డును సాధించే దిశగా రహదారుల నిర్మాణం



**స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సచివాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి సీఎం చంద్రబాబు నాయుడు నివాళులు అర్పించారు. సీఎంతో పాటు సీఎస్ విజయానంద్ గారు, మంత్రులు, అధికారులు వివేకానందకు నివాళులర్పించారు.**


జరుగుతోందని చంద్రబాబు అన్నారు. చేసిన పనులు సమర్ధంగా ప్రజలకు చెప్పుకోవటం ముఖ్యమన్నారు. 'కలియుగ వైకుంఠం తిరుమల తిరుపతి దేవస్థానం. శ్రీ వేంకటేశ్వరస్వామిపై ప్రజలకు అంత నమ్మకం. అలాంటి క్షేత్రాన్ని అపవిత్రం చేసే ప్రయత్నాలు జరిగాయి. పరకామణిలో దొంగతనం జరిగితే సమర్ధించే ప్రయత్నం చేశారు. కల్తీ నెయ్యితో ప్రసాదం తయారీ, ఖాళీ మద్యం బాటిళ్లను తిరుమలలో పెట్టడం లాంటి దుర్మార్గపు పనులకు పాల్పడ్డారు. దేవుడితో కూడా రాజకీయం చేస్తున్నారు. ఇది చాలా బాధాకరం.దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నా' అని సీఎం

# భక్తుల మనోభావాలపై జగన్ దండయాత్ర చేస్తున్నాడు

(మొదటిపేజీ తరువాయి )

రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవాలని, ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని జగన్ మోహన్ రెడ్డి గారి టీమ్ విషం చిమ్ముతోందని, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలన్నారు. తిరుమల పుణ్యక్షేత్రం కోట్లాది మంది హిందువుల నమ్మకానికి నిలువుటద్దమని, అటువంటి పవిత్ర స్థలంపై వైకాపా నాయకులు అవాస్తవాలతో కుట్రలు చేస్తున్నారు. ఈ ఏడాది టిటిడి (ఙణ) బోర్డు వైకుంఠ ఏకాదశి దర్శనాలను చాలా పద్ధతిగా, నిబంధనల ప్రకారం నిర్వహించింది. గతంలో వైకాపా నేతలు అక్కడ తమ పెత్తనం చెలాయించేవారని, ఇప్పుడు అది సాగకపోవడంతో ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తిరుమలలో మద్యం సీసాలు దొరికాయని చేసిన ప్రచారం వెనుక పెద్ద కుట్ర ఉందన్నారు. కింద తిరుపతిలో ఖాళీ మద్యం సీసాలు కొని, వాటిని కొండపైకి తీసుకెళ్లి పెట్టి అపవిత్రం జరిగిందని నమ్మించే ప్రయత్నం చేశారని తెలిపారు. చంద్రబాబు నాయుడు గారు ఏర్పాటు చేసిన వేల సంఖ్యలోని సీసీ కెమెరాల వల్ల ఈ కుట్ర బయటపడింది. ఈ పనికి పాల్పడిన వారు పోలీసులకు చిక్కారని, వారు సాక్షి పత్రిక విలేకరులు లేదా భూమన కరుణాకర్ రెడ్డి అనుచరులని తిరుపతిలో చర్చ జరుగుతోందని అన్నారు. పైన ఉన్నది కేవలం నల్లరాయి మాత్రమే అని గతంలో స్వామివారిని కించపరిచిన భూమన, ఈరోజు ఒళ్ళంతా నామాలు పెట్టుకుని హిందువునని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. పట్టుబడిన వారు మీ మనుషులు కాదా అని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధికి 'టూరిజం' (పర్యాటకం) ఒక గొప్ప వనరు అని, అందులోనూ ఆధ్యాత్మిక పర్యాటకం ఎంతో కీలకమని ఈ రంగాన్ని అభివృద్ధి చేసి లక్షలాది మందికి ఉద్యోగాలు కల్పించాలని కూటమి ప్రభుత్వం చూస్తుంటే, వైకాపా మాత్రం దేవుళ్ల మీద కూడా విష ప్రచారం చేస్తూ భక్తుల మనోభావాలను దెబ్బతీస్తోందని మండిపడ్డారు.

తిరుమల లడ్డూ ప్రసాదం కోసం వాడిన నెయ్యిలో కనీసం 20% కూడా స్వచ్ఛత లేదని, కేవలం ముడుపుల కోసమే తక్కువ నాణ్యత గల సంస్థల నుంచి నెయ్యి కొన్నారని ఆరోపించారు. పామాయిల్, జంతువుల కొవ్వు కలిసిందన్న వార్తలపై ఎంక్వైరీ జరుగుతోందని, త్వరలోనే నిజాలు బయటకు వస్తాయని చెప్పారు. దేవుడి మీద నమ్మకం లేని భూమన కరుణాకర్ రెడ్డికి చైర్మన్ పదవి ఇచ్చి, తిరుమల నిధులను భక్తుల సౌకర్యాల కోసం కాకుండా, కేవలం తమ రాజకీయ లబ్ధి కోసం తిరుపతిలో ఇష్టానుసారంగా ఖర్చు చేశారని విమర్శించారు. గత ప్రభుత్వం తిరుపతి లాంటి పవిత్ర స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా ముంతాజ్ హోటల్‌కు అనుమతి ఇస్తే, కూటమి ప్రభుత్వం రాగానే దాన్ని రద్దు చేసి హిందువుల సెంటిమెంట్‌ను కాపాడిందని తెలిపారు. వైకాపా అధికారం పోయినా బుద్ధి తెచ్చుకోకుండా అనేక అబద్ధాలను ప్రచారం చేస్తోందని విమర్శించారు. ఎక్కడో పాత ఫోటోలు తెచ్చి తిరుమల గోశాలలో ఆవులు చనిపోయాయని తప్పుడు ప్రచారం చేశారు. చంద్రగిరి టోల్ గేట్ దగ్గర ఉన్న బారికేడ్లను చూపిస్తూ తిరుమలలో ఏదో కొత్తగా పెట్టారని అబద్ధాలు చెప్పారు. భక్తులు సహజ కారణాలతో మరణిస్తే, అది తొక్కిసలాట వల్ల జరిగిందని తప్పుడు వార్తలు వ్యాప్తి చేశారు. స్వామివారి పరకామణిలో దొంగతనం జరిగితే దోషులను శిక్షించకుండా 'సెటిల్మెంట్' చేసి కేసును నీరుగార్చారని ఆరోపించారు. వైకాపా హయాంలో ఏ కేసు జరిగినా అందులో సాక్షులు చనిపోవడం ఆనవాయితీగా మారిందని విమర్శించారు. వివేకానంద రెడ్డి గారి హత్య కేసులో సాక్షులు చనిపోయినట్లే, పరకామణి కేసులో సాక్షిగా ఉన్న అధికారి కూడా అనుమానాస్పద స్థితిలో రైలు నుంచి పడి చనిపోవడం ఘోరమని వ్యాఖ్యానించారు. అన్యమతస్థులు హిందూ దేవాలయాలను దోచుకున్నట్లుగానే, వైకాపా పాలనలో కూడా అటువంటి పరిస్థితులే ఉండేవని, భక్తులు ఈ వాస్తవాలను గమనించాలన్నారు. పరిటాల రవి



హత్య కేసులో తొమ్మిది మంది సాక్షులు చనిపోయారని, వైకాపాకు సంబంధించిన ఏ కేసు చూసినా సాక్షులు మాయమైపోవడం లేదా చనిపోవడం వెనుక ఉన్న మిస్టరీ ఏంటో ప్రజలకు అర్థం కావడం లేదని అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్నో లక్ష్యాలతో ముందుకు వెళ్తుంటే, ప్రజల దృష్టిని మళ్లించడానికి వైకాపా కుట్రలు చేస్తోందని విమర్శించారు. "మీరు అభివృద్ధికి సహకరించకపోయినా పర్వాలేదు కానీ, నోరు మూసుకుని ఉండండి.. రాష్ట్రం మీద విషం చిమ్మకండి" అని ఘాటుగా హెచ్చరించారు. గోవిందరాజస్వామి ఆలయంలో బంగారు పూతకు సంబంధించిన కిలోల కొద్దీ బంగారాన్ని దోచేశారని ఆరోపించారు. చివరికి విఐపిలకు కప్పే శాలువాల కొనుగోలులో కూడా అవినీతి చేశారంటే డబ్బు కోసం వైకాపా నాయకులు ఎంత కక్కుర్తిగా దిగజారిపోయారో ప్రజలు గమనించాలన్నారు. గత ఐదేళ్లలో జరిగిన దోపిడీలను కప్పిపుచ్చుకోవడానికే వైకాపా ఇలాంటి అవాస్తవాలను ప్రచారం చేస్తోందని ప్రజలు వాస్తవాలను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.

# స్పైస్ బోర్డు డైరెక్టర్ గా కొత్తూరి వెంకట సుబ్బారావు

గుంటూరు సిటీ:జనవరి 12(లక్ష్యం న్యూస్)
స్పైస్ బోర్డ్ డైరెక్టర్ గా నియమితులైన కొత్తూరి వెంకట సుబ్బారావు ను అభినందిస్తూ భారతీయ జనతా పార్టీ మూడో మండల అధ్యక్షురాలు గాయత్రి బెహరా ఆధ్వర్యంలో బ్రాడీపేట 3/9 లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జూపూడి రంగరాజు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ లో కష్టపడే వ్యక్తులకు పదవులు వస్తాయి అని భారతీయ జనతా పార్టీ కార్యకర్తల పార్టీ అని కొత్తూరి వెంకట సుబ్బారావు చిన్నతనం నుండి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ లో బాధ్యతలు నిర్వహించి భారతీయ జనతా పార్టీలో అంచలంచలుగా ఎదిగారని ఆయన కార్యకర్తలకు ఎప్పుడు చాలా దగ్గరగా ఉంటారని అలాగే పిలవగానే పలుకుతారని ఎంతో నిబద్ధత ఉన్న కార్యకర్త అని ఆయన బిజెపి జిల్లా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఐదుగురు కార్పొరేటర్లను ఇద్దరు కో ఆప్షన్ సభ్యులను గెలిపించిన ఘనత ఉంది అని పేర్కొన్నారు. తర్వాత స్పైస్ బోర్డ్ డైరెక్టర్ గా ఎన్నిక కాబడిన శ్రీ కొత్తూరి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ తనకు ఈ బాధ్యత రావడానికి సహకరించిన ప్రతి ఒక్క భారతీయ జనతా పార్టీ కార్యకర్తకు ముందుగా అభినందనలు అని అన్నారు. భారతీయ జనతా పార్టీలో కష్టపడే కార్యకర్తలకు న్యాయం జరుగుతుంది అని చెప్పడానికి వారికి వచ్చిన బాధ్యతే



ఉదాహరణ అని పనిచేసే కార్యకర్తలను భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ గుర్తుంచుకుంటుంది అని కాకపోతే ఒకరికి ముందు ఒకరికి వెనకగా బాధ్యతలు వస్తాయని. బాధ్యతల కంటే ముందుగా పార్టీ కోసం నిబద్ధతతో కష్టపడాలి అని రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ఎక్కువ సీట్లు సాధించే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని తెలియజేశారు.తదుపరి మూడవ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు గాయత్రి బెహరా ఆధ్వర్యంలో శ్రీ కొత్తూరి సుబ్బారావు ని ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు శ్రీ చెరుకూరు తిరుపతి రావు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు నేరెళ్ల మాధవరావు, పునుగుండ్ల రవిశంకర్ ,పాలపాటి రవికుమార్, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ వెలగలేటి గంగాధర్, భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సాదు రామకృష్ణ , ప్రధాన కార్యదర్శులు బజరంగ్ రామకృష్ణ, దేసు సత్యనారాయణ, కోకా రాజేష్ నాయుడు మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శనక్కాయల రాధా మాధవి , మాధవ రెడ్డి, పావని మరియు వివిధ మండలాల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు

# యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద



తెనాలి జనవరి 12 (లక్ష్యం న్యూస్) భారతదేశ గొప్పతనాన్ని నూటముప్పై సంవత్సరాల క్రితమే నలుదిశలు చాటి చెప్పటంతోపాటు, యువతకు స్ఫూర్తినిచ్చిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద అని సాయిమంగా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు కంకిపాటి రమేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం జగ్గడిగుంటపాలెంలోని కేంద్రీయ విద్యాలయంలో మేరా యువభారత్ సాయి మంగా వెల్ఫేర్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు అడపా సంపత్ రాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతే మన దేశానికి అతి పెద్ద బలమని,సనాతన ధర్మం గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు తన ప్రసంగాలతో నవతరానికి వివేకానంద దిశానిర్దేశం చేశారని,లక్ష్య సాధనలో ఆటంకాలు ఎదురైనా గమ్యం చేరేవరకు విశ్రమించవద్దని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సాయి మంగావెల్ఫేర్ సొసైటీ కార్యదర్శి బి.సుధాకర్, సభ్యులు ఎం.పూర్ణ,బి. సురేష్ బాబు, అవధానుల సత్యదేవ్ కేంద్రీయ విద్యాలయం ఇంచార్జ్ ప్రిన్సిపల్ బి. రాజేంద్రప్రసాద్ ఉపాధ్యాయులు బుద్ధారామ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రక్షణ కవచం జనసేన పార్టీ

**-అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**
**- వెలువోలు, పాపవినాశనం గ్రామాలకు చెందిన 33మంది వైసీపీ కార్యకర్తలు జనసేనలో చేరిక**
**- జనసేన పార్టీలో చేరిన వారు పార్టీలో ఉన్న వారితో, టీడీపీతో మమేకమై పని చేయాలి**
**- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ఘనవిజయం సాధించాలి : ఎమ్మెల్యే పిలుపు**

**చల్లపల్లి: జనవరి 12 లక్ష్యం న్యూస్**
ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రక్షణ కవచం జనసేన పార్టీ అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆదివారం రాత్రి చల్లపల్లి మండలం వెలువోలు బీసీ కాలనీలో ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరికల కార్యక్రమం జరిగింది. గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు కోనేరు శ్రీనివాసరావు, పార్టీ నాయకుడు పెనుమత్స కృష్ణారావు ఆధ్వర్యంలో వెలువోలు కుమ్మరిపాలెంకు చెందిన కైతేపల్లి వెంకటేశ్వరరావు, బొల్లా జగన్మోహనరావు, కైతేపల్లి నాగ సుధారాణి, మెరుగుమాల శ్రీనివాసరావు, వేములమడ వీర శ్రీనివాసరావు సహా ఇరవై మంది వైసీపీ కార్యకర్తలు, సానుభూతిపరులు జనసేన పార్టీలో చేరారు. ఘంటసాల మండలం పాపవినాశనం నుంచి జనసేన పార్టీ నాయకులు డొక్కు భీమరాజు, నెరుసు రాము, కలకండ నాగమల్లేశ్వరరావు, నెరుసు గోపీ, నెరుసు గోపీచంద్ ఆధ్వర్యంలో గొరిపర్తి పోతురాజు, కోసూరు వెంకటేష్, గొరిపర్తి రాము, కొలుసు శ్రీధర్, గోళ్ళ రాంబాబు సహా 16మంది వైసీపీ కార్యకర్తలు, సానుభూతిపరులు జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ జనసేన పార్టీ కండువాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ జనసేన పార్టీలో చేరిన వారు పార్టీలో ఉన్న వారితో, టీడీపీతో



మమేకమై పని చేయాలని పిలుపునిచ్చారు. తద్వారా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ఘన విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కూటమిలో సఖ్యతగా మెలగాలని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పదేపదే చేస్తున్న దిశా నిర్దేశం ప్రతి ఒక్కరూ పాటించాలని పిలుపునిచ్చారు. కూటమిలో ఉంటూనే జనసేన పార్టీని బలోపేతం చేసుకోవటం మన బాధ్యత అన్నారు. అభివృద్ధిని విస్మరించిన వైసీపీ తీరుకు విసుగు చెంది, గ్రామీణ అభివృద్ధికి బాటలు వేస్తున్న పవన్ కళ్యాణ్ ఆచరణ నచ్చి జనసేన పార్టీలో చేరిన వారిని అభినందించారు. గత టీడీపీ ప్రభుత్వంలో నియోజకవర్గానికి తాను మంజూరు చేసి నిర్మాణ పనులు సగంలో ఉన్న అనేక రోడ్లను రివర్స్ టెండరింగ్ పేరుతో వైసీపీ పాలకులు రద్దు చేసి పనులు నిలిపివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు మళ్ళీ ఆ రోడ్ల నిధులు వెనక్కు తేవటం చాలా కష్టంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఇప్పటికే అనేక రోడ్లు నిర్మించామని, మరిన్ని రోడ్లు నిర్మిస్తామని ప్రకటించారు. వెలువోలు గ్రామంలో కరకట్ట వంతెన అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఇచ్చిన నిధుల నుంచి రూ.12లక్షలతో నిర్మించనున్నట్లు గ్రామస్థుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. వెలువోలు ప్రజలకు అవసరమైన మరొక ప్రధాన రహదారి అవనిగడ్డ- విజయవాడ కరకట్ట రోడ్డు అభివృద్ధికి రూ.130 కోట్లు అవసరం అన్నారు. ఈ నిధుల సాధనకు శతవిధాలుగా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసిన పార్టీ నాయకులను అభినందించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు అతిధులను ఘనంగా సత్కరించారు. జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర మత్స్యకార విభాగం కార్యదర్శి లంకె యుగంధర్, చల్లపల్లి, ఘంటసాల మండల పార్టీ అధ్యక్షులు చోడగం విమల్ కృష్ణ, కోన రాజశేఖర్, ఎంపీటీసీ సిద్ధినేని కుమార్ రాజా, చల్లపల్లి పీఏసీఎస్ చైర్మన్ బొందలపాటి వీరబాబు, ఏఎంసీ డైరెక్టర్ సూదాని నందగోపాల్, పార్టీ నాయకులు బాదర్ల లోలాక్షు నాయుడు, అడపా రాంబాబు, అనుమకొండ పూర్ణ చంద్రశేఖరరావు, యార్ల శ్రీకాంత్, యడ్లపల్లి బుజ్జి, నల్లమోతు వీరయ్య, తోట మురళీకృష్ణ, గోళ్ళ ప్రసాద్, ఉరిమి మణికాంత్, సుగ్గన పవన్ కుమార్, కొండవీటి శ్రీనివాసరావు, కోలపల్లి కిరణ్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# భువనేశ్వరి మరిన్ని అవార్డులు అందుకోవాలి

## - నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్
## - ఎన్టీఆర్ స్కూల్లో టీడీపీ ఆధ్వర్యంలో వేడుకలు





**చల్లపల్లి: జనవరి 12 లక్ష్యం న్యూస్** సమర్థవంతమైన పనితీరుతో ముందుకు సాగుతున్న నారా భువనేశ్వరి మరిన్ని విజయాలు అందుకోవాలని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ ఆకాంక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి, హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ వైస్ చైర్ పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ నారా భువనేశ్వరి జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక సంస్థ ఇండియన్ డైరీ అసోసియేషన్ వారిచే ఔట్ స్టాండింగ్ డైరీ ప్రొఫెషనల్ అవార్డు -2025 అందుకున్న సందర్భంగా సోమవారం చల్లపల్లి మండలం పాగోలులోని ఎన్టీఆర్ మోడల్ స్కూలులో వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీడీపీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు ముఖ్య అతిధిగా నియోజకవర్గ యువనాయకులు వెంకట్రామ్ విచ్చేసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, డీసీ చైర్మన్ నిడమానూరు దిలీప్ కుమార్, టీడీపీ నాయకులు నాదెళ్ల నరసయ్య, టీడీపీ ఎస్సీ సెల్ నియోజకవర్గ కార్యదర్శి బుల్లా కిషోర్, క్లస్టర్ ఇంచార్జి మల్లంపల్లి శివరామకృష్ణ, తెలుగునాడు ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర నాయకులు కైతేపల్లి దాస్, ఎన్టీఆర్ స్కూల్ ప్రిన్సిపాల్ గంగవరపు మధుసూధనరావు పాల్గొన్నారు.

# కొల్లిపార పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ నిర్వహించిన తెనాలి డీఎస్పీ B.జనార్దన్ రావు

**కొల్లిపర జనవరి 12 (లక్ష్యం న్యూస్)**
గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జందాల్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, తెనాలి డీఎస్పీ B జనార్దన్ రావు కొల్లిపర పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ నిర్వహించారు.
- తనిఖీ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, వివిధ రిజిస్టర్లు, కేసు డైరీస్, జజుచీూ అప్‌డేషన్, పెండింగ్ కేసులు, రికార్డుల పరిశీలన, సిబ్బంది పనితీరును సవివరంగా పరిశీలించారు.
- తెనాలి రూరల్ సీఐ నాయబ్ రసూల్ ,కొల్లిపర యస్.ఐ ఎన్ సి ప్రసాద్ మరియు సిబ్బందితో సమావేశమై కేసుల పరిష్కారంపై సమీక్ష నిర్వహించి తగిన సూచనలు ఇచ్చారు.
-ప్రజల భద్రత, సమస్యల పరిష్కారంలో గుంటూరు జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారని డీఎస్పీ శ్రీ జనార్దన్ రావు తెలిపారు.
- సంక్రాంతి సందర్భంగా పేకాట,కోడిపందేలు మరియు గుండాట వంటి జూద క్రీడలు చట్ట రీత్యా నేరం కావున అటువంటి వాటిల్లో పాలోల్గొన్న వారిపై కేసులు నమోదు చేయబడును అని తెలియజేసినారు.
- ఈ కార్యక్రమంలో తెనాలి రూరల్ సీఐ నాయబ్ రసూల్ ,కొల్లిపర యస్.ఐ ఎన్ సి ప్రసాద్ మరియు కొల్లిపర సిబ్బంది పాల్గొన్నారు.




# కన్ను కోల్పోయిన యువకునికి రూ.20వేల సాయం



**చల్లపల్లి జనవరి 12 లక్ష్యం న్యూస్:** టపాసులు పేల్చుతూ కంటికి తీవ్రగాయమై కన్ను కోల్పోయిన నిరుపేద యువకునికి దాతలు సహాయం చేశారు. చల్లపల్లి ఒకటో వార్డ్ ఎస్సీ కాలనీ చెందిన కొడాలి రంజిత్ ఇటీవల టపాకాయలు కాల్చుతూ ప్రమాదానికి గురై కన్ను కోల్పోయాడు. అవనిగడ్డ నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ యువకుడిని పరామర్శించి ప్రమాదం జరిగిన తీరు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐజీఎంఐ డైరెక్టర్ కనగాల ఇమ్మానియేల్ మోజెస్, జనసేన నేత అడపా రాంబాబు చెరొక రూ.10వేల చొప్పున రూ.20వేలను మండలి వెంకట్రామ్ చేతులమీదుగా బాధితునికి అందచేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ మత్స్యకార విభాగం రాష్ట్ర కార్యదర్శి లంకె యుగంధర్, ఎంపీపీ కోట విజయరాధిక, పీఏసీఎస్ చైర్మన్ బొందలపాటి వీరబాబు, మాజీ ఎంపీటీసీ కొడాలి మురళి, విశ్రాంత ఏఈ శరాబంది, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు చోడగం విమల్ కృష్ణ, వార్డు సభ్యురాలు కొడాలి రోహిణి, కూటమి నేతలు బాధర్ల లోలాక్షుడు, తోట మురళీకృష్ణ, మెరకనపల్లి నరేష్, రావి చంద్రశేఖర్ (చిట్టి), అనుమకొండ పూర్ణ చంద్రశేఖర రావు (ప్రెస్ పూర్ణ), గంగిశెట్టి బాబూ రాజేంద్ర, ముఖర్జీ, ఏలియా తదితరులు పాల్గొన్నారు.

# వివిఐటియు విద్యార్థుల జాతిసమైక్యతా నడక “దర్గా టు దుర్గా“



**పెదకాకాని, జనవరి 12. లక్ష్యం న్యూస్:**
స్వామి వివేకానంద జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్శిటి విద్యార్థులు 15వ జాతిసమైక్యత నడక “దర్గా టు దుర్గా“ను నిర్వహించారు. గుంటూరు నగరంలోని హజరత్ కాలేషా మస్తాన్ దర్గా వద్ద గుంటూరు ట్రాఫిక్ డిఎస్పీ బి.శ్రీనివాసరావు జెండా ఊపి వివిఐటియు సమైక్యతా నడకను ప్రారంభించారు.గుంటూరులోని హజరత్ కాలేషా మస్తాన్ దర్గా నుండి జైన్ టెంపుల్, డోలాస్ నగర్ చర్చి మీదుగా విజయవాడ దుర్గ గుడి వరకు 33 కి.మీ. మేర సాగిన ఈ నడకలో విశ్వవిద్యాలయంకు చెందిన మూడువేలమంది విద్యార్థినీ విద్యార్థులు ఎన్.ఎస్.ఎస్, ఎన్.సి.సి విభాగాల క్యాడెట్స్ పాల్గొన్నారు. మార్గమధ్యంలో వివిధ దేవాలయాలు, చర్చిలలో విద్యార్థులు ప్రత్యేకపూజలు, ప్రార్ధన కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈసీఈ విభాగం అధ్యాపకేతర ఉద్యోగి నంబూరి మణికుమార్ రాణి రుద్రమదేవి వేషధారణలో ఆకట్టుకున్నాడు.విశ్వవిద్యాలయం ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ, గత 14 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి విద్యార్థుల నుండి విశేషస్పందన లభిస్తున్నదని అన్నారు. దృఢసంకల్పంతో అనుకున్న పని మొదలు పెడితే లక్ష్యాన్ని సాధించగలమన్న నమ్మకం ఈ నడక అందిస్తుందని అన్నారు. విద్యార్థులలో ఐక్యమత్యం పెంపొందించి సమైక్యత చాటేందుకు ఈ నడక దోహదపడుతుందని అన్నారు. స్వామి వివేకానంద స్ఫూర్తితో విద్యార్థులు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకొని ముందుకు సాగాలని సూచించారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని తెలియపరచేలా విద్యార్థులకు ఈ నడక తోడ్పడుతున్నదని అన్నారు. యువత దేశంపట్ల భక్తిభావంతో మెలగాలని వివేకనందుని స్ఫూర్తితో లక్ష్యాలు సాధించేందుకు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు.

# అత్యంత వైభవంగా దేవస్థానంలో సంక్రాంతి సంబరాలు



**పెదకాకాని, జనవరి 12. లక్ష్యం న్యూస్:**
పెదకాకానిలోని శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానము నందు తెలుగు సాంప్రదాయలు ప్రతిబింబించు విధముగా సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవముగా బుధవారము భోగి పండుగ రోజున దేవస్థానములో ఏర్పాటు చేసినట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు.ఉదయం గం. 5.00 లకుభోగి మంటల,7.00లకువిశేష గోపూజ మహోత్సవము, గం. 9.00 లకుపొంగళ్ళు చేయుట,మధ్యాహ్నంగం. 3.00 లకుమహిళలకు ముగ్గులు పోటీలు,చిన్నారులకు సాయంత్రం గం.4,00లకు భోగిపండ్లు నిర్వహిస్తామని తెలిపారు. శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల గ్రామోత్సవము, సదరు సంక్రాంతి సాంప్రదాయము ఉట్టిపడు విధముగా హరిదాసులు, జంగం దేవరులు, కొమ్మదాసులు, బ్యాండ్, సన్నాయి మేళతాళములతో అత్యంత వైభోపేతముగా పెదకాకాని పుర వీధులలో శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లకు గ్రామోత్సవము నిర్వహించబడును. ఆలయ ప్రాంగణములో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించిన పోటీల నందు ప్రధమ, ద్వితీయ, తృతీయ శ్రేణి విజేతలకు బహుమతులు అందించబడునని దేవస్థాన కార్యనిర్వహణాధికారి తెలిపారు. గురువారము సంక్రాంతి పర్వదినముఉదయం గం.9.00 నుండి శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల గ్రామోత్సవము, సదరు గ్రామోత్సవము నందు సంక్రాంతి సాంప్రదాయము ఉట్టిపడు విధముగా గంగిరెద్దులు సన్నాయి, మేళతాళములతో అత్యంత వైభోపేతముగా పెదకాకాని పుర వీధులలో శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లకు గ్రామోత్సవము నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో భక్తులు, పెదకాకాని మండల, గ్రామ మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో దేవస్థానమునకు విచ్చేసి దేవస్థానము వారు నిర్వహించు సంక్రాంతి వేడుకలలో పాల్గొని ప్రాచీన సంప్రదాయ, ఆచారాలను భావితరాలకు తెలియజేయాలని ఆలయ ఉప కమిషనర్ లీలా కుమార్ తెలిపారు.

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక
మంగళవారం 13-1-2026

# యువత వివేకానందుని స్ఫూర్తితో ఎదగాలి

## - ఘనంగా వివేకానంద జయంతి, ఎంవీ కృష్ణారావు శత జయంతి వేడుకలు







అవనిగడ్డ: జనవరి 12 లక్ష్యం న్యూస్వివేకానందుని వ్యక్తిత్వ వికాస ప్రసంగాల స్ఫూర్తితో యువత ఎదగాలని అవనిగడ్డ నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ పిలుపునిచ్చారు. సోమవారం అవనిగడ్డ వంతెన సెంటరులో వివేకానంద జయంతి వేడుకలు, ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివేకానంద చిత్రపటానికి వెంకట్రామ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎంవీ కృష్ణారావు విగ్రహానికి నాగాయలంక మండలం తలగడదీవి నుంచి భోగాది బబ్బి, ప్రముఖ హైకోర్ట్ న్యాయవాది బీ.ఎస్.ఎన్.నాయుడు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తలగడదీవి నుంచి భోగాది రాకేష్ భాను, బీవీఎస్ఎన్ మల్లిక్ బాబు, పెద్దబాజీ, భోగాది వెంకటేశ్వరరావు, రామ సురేష్, ఎం.అశోక్ కుమార్, వీ.మనోజ్ కుమార్, బుల్లెట్ బుజ్జి, పేర్ల కోటేశ్వరరావు, బీహెచ్.సాయిబాబు, పద్మజ, నాగిణి, భోగాది గౌతమ్, వీర్నాల టోనీ, జినబత్తిన లక్ష్మడు, లక్ష్మి సాయి సుజిత్, హేమంత్ నాయుడు, లక్ష్మి సాయి, పార్థివ్ నివాళులు అర్పించారు.మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం, మండలి అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, జనసేన పార్టీ కోడూరు మండల నాయకులు రెడ్రౌతు కృష్ణబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, టీడీపీ టౌన్ అధ్యక్షులు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, పీఏసీఎస్ చైర్మన్లు యలవర్తి చిన్నా, మాదివాడ రత్నారావు, యర్రంశెట్టి సుబ్బారావు, రాజశేఖరస్వామి దేవస్థానం చైర్మన్ ఘంటసాల రాజమోహనరావు (కన్నయ్య), శ్రీ లంకమ్మ అమ్మవారి ఆలయ చైర్మన్ అన్నపరెడ్డి వెంకటస్వామి, గాంధీ క్షేత్రం ప్రధాన కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మానేపల్లి కోటయ్య, గాంధేయవాది గరికపాటి సీతారామయ్య, ప్రముఖ న్యాయవాది బొప్పన వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, టీసీ అధ్యక్షుడు రేపల్లె రవీంద్ర, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, దేవస్థానం డైరెక్టర్లు మత్తి శివపార్వతి, అన్నపరెడ్డి వెంకటేశ్వరమ్మ, మాజీ డైరెక్టర్ విశ్వనాథపల్లి పాప, కూటమి నాయకులు బండే రాఘవ, బచ్చు శ్రీహరి, సిద్ధినేని అశోక్ నాయుడు, కమ్మిలి సాయిభార్గవ, డేగల రాఘవ, మండలి శివప్రసాద్, పిరాటి బలరాం, పులిగడ్డ బాలు శ్రీనివాస్, సిద్ధాబత్తుల హరినాధబాబు, లింగం బాబూరావు, అడపా వెంకటేశ్వరరావు, ముళ్లపూడి శ్రీను, కూరాకుల శివప్రసాద్, ఆకుల సీతామహాలక్ష్మి, బాలమ్మ, గరికపాటి హరిబాబు, చెన్ను గాంధీ, చెన్ను బాబూరావు, పుల్లగోరు రాజేంద్ర, మండలి రామ్మోహన రావు, భోగాది బాలకృష్ణ, గుగ్గిలం శ్యాంకుమార్, బడే సుబ్బారావు, షేక్ మొగల్ మురాద్ బేగ్, బాబావలీ, వాహేదుల్లా, గుడివాక నరహరి, బచ్చు ఆదినారాయణ, దామెర్ల సతీష్, యాసం శ్రీరాములు, మెగావత్ గోపి, మైలా హరిబాబు, కంచర్ల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మల్లేశ్వరస్వామి, అమ్మవార్ల తెప్పోత్సవ సేవకు "బల్లకట్టు" బహుకరణ



పెదకాకాని, జనవరి 12. లక్ష్యం న్యూస్: పెదకాకాని శ్రీ గంగా భ్రమరాంబ శ్రీమల్లేశ్వరస్వామి వారి దేవస్థానానికి శివరాత్రి బ్రహ్మోత్సవములలో శ్రీ స్వామి, అమ్మవార్ల తెప్పోత్సవమునకు వినియోగించుటకు గుంటూరు వాస్తవ్యులు కొరిటాల ఉదయ వెంకట రమణరావు, శ్రీమతి సుజాత లక్ష్మీ దంపతులు వారి కుమారులు యోగా శ్రీరామ్, హేమంత్‌లతో కలిసి సుమారు 10లక్షలు విలువ కలిగిన 30ఇ15 ఫంట్ (బల్లకట్టు) ను సోమవారము ఆలయ అర్చకస్వాములు, వేదపండితులు ప్రత్యేక పూజలు అనంతరము ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ కి అందజేశారు.దాతల కుటుంబ సభ్యులకు ప్రత్యేక దర్శనము, ఆలయ వేదపండితులు, అర్చకస్వాములచే వేద ఆశీర్వచనము చేయించి శ్రీ స్వామి వారి శేష వస్త్రముతో సత్కరించి, లడ్డు ప్రసాదము, చిత్రపటము అందజేసినట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. దేవస్థానంలోని వివిధ అభివృద్ధి పనులకు, నిత్య అన్నప్రసాదమునకు, గోశాల నిర్వహణకు దాతలు సహాయ సహాకారములు అందించవలసినదిగా భక్తులకు విజ్ఞప్తి చేసినారు.

# నగర కమిషనర్ పులి బదిలీ

## : నూతన కమిషనర్ గా మయూర్ అశోక్





నగర కమిషనర్ పులి శ్రీనివాసులు బదిలీ అయ్యారు .రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఐఏఎస్ బదిలీలలో మార్పులు చేర్పులు సాగాయి. అలాగే నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇటీవలనే ఐఏఎస్ అధికారిగా పదోన్నతి పొందారు .ఈ నేపథ్యంలో జరిగిన బదిలీలలో ఆయనను మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ గా నియమించారు. అలాగేనగర నూతన కమిషనర్ గా విశాఖ జిల్లా జేసీగా పనిచేస్తున్న మయూర్ అశోక్ ను నియమించారు .ఆమెరకు రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసింది .నగర అదనపు కమిషనర్ గా, కమిషనర్ గా నగరంలో వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేయడంలో పులి శ్రీనివాసులు సక్సెస్ సాధించారు .ఆయన హాయంలో త్రాగునీటి ప్రాజెక్టులు పట్టాలెక్కాయి.నగరంలోపర్యావరణ పరిరక్షణలో, పారిశుధ్య పరిరక్షణలో ,రోడ్ల నిర్మాణం ,బ్రిడ్జిల నిర్మాణం వేగవంతంగా సాగుతున్నాయి .ఈ నేపథ్యంలో కమిషనర్ బదిలీ అవడం నగర ప్రజలకు వంకింత బాధ కలిగించింది. నూతన కమిషనర్ గా మయూరి అశోక్ ఈ అభివృద్ధి పనులను మరింత ముందుకు తీసుకు వెళ్లాల్సిన అవసరం ఏర్పడింది. త్వరలోనే నగర కమిషనర్ గా ఆయన బాధ్యతలను స్వీకరించనున్నారు.నగర అభివృద్ధి .సంక్షేమాన్ని ఏ మేరకు గాలిలో పెడతారో వేచి చూడాల్సి ఉంది.

# అర్జీలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించండి







గుంటూరు జనవరి 12 (లక్ష్యం న్యూస్)

నగరపాలక సంస్థ ప్రతి సోమవారం జరిగే పిజిఆర్ఎస్ కు అన్ని విభాగాల అధికారులు హాజరు కావాలని, ప్రజలు అందించే ఫిర్యాదులు, అర్జీలను విభాగాధిపతులు క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దేశిత గడువు మేరకు పరిష్కరించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు విభాగాధిపతులకు స్పష్టం చేశారు. సోమవారం డయల్ యువర్ కమిషనర్, నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో జరిగిన పిజిఆర్ఎస్ లో నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తెస్తే త్వరగా పరిష్కారమవుతాయనే ఆశతో వస్తారని, అందుకు తగిన విధంగా పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలన్నారు.కమిషనర్ తొలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి అందిన 13 ఫిర్యాదులు తీసుకొని, అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందే అర్జీల్లో తక్షణం పరిష్కారం చేయగలిగినవి, కొంత సమయం తర్వాత చేయగలిగినవి వేరువేరుగా లిస్టు తయారు చేయాలన్నారు. డయల్ యువర్ కమిషనర్ కి అందిన ఆర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. అర్జీల పరిష్కార పురోగతిపై కమిషనర్ చాంబర్ కు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా మేయర్ తో కలిసి ప్రజల నుండి అర్జీలు తీసుకొన్న కమిషనర్ అధికారులతో మాట్లాడుతూ పిజిఆర్ఎస్, ఇతర వేదికల ద్వారా ప్రజలు ఇస్తున్న అర్జీలను సమగ్రంగా పరిష్కారం చేయాలన్నారు. సోమవారం జరిగే కార్యక్రమానికి క్షేత్ర స్థాయి అధికారులు కూడా హాజరైతే సమస్యల పరిష్కారం తేలికవుతుందని పేర్కొన్నారు. అర్జీలు బియండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లడానికి వీలులేదన్నారు. ప్రతి విభాగంలో పిజిఆర్ఎస్, గ్రీవెన్స్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించాలన్నారు. అర్జీల పరిష్కారంపై జిఎంసి పిఎంయు బృందం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు ఆర్జీలను నేరుగా వెళ్లి పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పరిష్కారం అనంతరం ఫిర్యాదికి సమాచారం తెలియచేయాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా 25 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 11, ఇంజినీరింగ్ విభాగం 10, రెవెన్యూ విభాగం 2, ప్రజారోగ్య విభాగానికి సంబందించి 2 ఫిర్యాదులు అందాయన్నారు.కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, ఎస్ఈ వేంకటేశ్వరరావు, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.

# మచిలీపట్నంలో కోడిపందాల బరులను సిద్ధం చేస్తున్న పందెపురాయుళ్లు.

## - పందానికి కాలు దువ్వుతున్న పందెపు కోళ్లు.






సిద్ధమవుతున్న కోడిపందాల బర్రెలు

మచిలీపట్నం జనవరి 12 – లక్ష్యం న్యూస్ :–సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఎక్కడా కోడిపందాలకు అనుమతి లేదని ఎవరైనా కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్య ఉంటుందని పోలీసులు హెచ్చరిస్తున్నారు. కానీ పందెపురాయుళ్లు మాత్రం పోలీసుల హెచ్చరికలను బేఖాతరుచేస్తూ వారి పనివారు చేసుకుంటూ పోతున్నారు. పండుగ దగ్గర పడుతూ ఉండడంతో మచిలీపట్నం పరిధిలోని పలు ప్రాంతాలలో కోడిపందాలు నిర్వహించేందుకు బరులను పందెపురాయుళ్లు సిద్ధం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ వస్తుంది అంటే కోడిపందాలకు ఎక్కడా అనుమతి లేదని కాదని ఎవరైనా నిర్వహిస్తే కఠిన చర్య ఉంటుందని పోలీసులు హెచ్చరించడం. పండుగ మూడు రోజులు పెద్ద ఎత్తున కోడిపందాలు నిర్వహించడం జరుగుతూనే ఉంటుంది. కోడిపందాలు పెద్ద ఎత్తున నిర్వహించడమే కాకుండా అవే శిబిరాలలో పెద్ద ఎత్తున చిత్తులు, పేకాట నిర్వహించడం ఆయా ప్రాంతాలకు పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావడం కోట్లలో పందేలు కట్టడం జరుగుతూ వస్తుంది. ఎవరైనా కోడిపందాలు పేకాట శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందించే ప్రయత్నం చేయగా పోలీసుల ఫోనులు సైతం ఎత్తని పరిస్థితి ఎదురవుతుంది. ఆఖరికి పోలీసులపై పందెపురాయుళ్ళే పై చేయి సాధించి పెద్ద ఎత్తున కోడిపందాలు, పేకాట శిబిరాలు నిర్వహించడం జరుగుతూ వస్తుంది. కోడిపందాలు, పేకాట శిబిరాలే కాకుండా అదే శిబిరాలకు సమీపంలో ముక్క, మందు సైతం అందడంతో ఆయా శిబిరాల వద్ద మందుబాబులు వీరంగాలు సృష్టించడం చిన్న చిన్న ఘర్షణలు చోటు చేసుకోవడం జరుగుతూ వస్తుంది. ఇంత జరుగుతున్నా పోలీసులు అటువైపు కన్నెత్తి చూడని పరిస్థితి. మరల ఈ సంవత్సరం కూడా కోడిపందాలకు అనుమతి లేదని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. కానీ పందెపురాయుళు మాత్రం బరులను సిద్ధం చేస్తూ కోడిపందాల నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నారు. పోలీసులు ఏ చర్య తీసుకుంటారో వేచి చూద్దాం...! లిఅవనిగడ్డ నియోజకవర్గంలో కోడిపందాల నిర్వహణకు సిద్ధమవుతున్న పందెపురాయుళ్లు.లిసంక్రాంతి పండుగను పురస్కరించుకుని కోడిపందేలు ఎక్కడ నిర్వహించరాదని నిర్వహిస్తే చర్య ఉంటుందని అవనిగడ్డ సబ్ డివిజన్ పోలీస్ హెచ్చరించింది. కానీ గత సంవత్సరం ఎక్కడైతే కోడిపందాలు నిర్వహించారో ఆయా ప్రాంతాలలోనే కోడిపందాలు నిర్వహించేందుకు పందెపు రాయుళ్లు సిద్ధమవుతూ ఉండగా మరికొన్ని ప్రాంతాలలో కోడిపందాల నిర్వహణకు బరులను సైతం సిద్ధం చేసిన సంఘటనలు లేకపోలేదు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా పోలీసులు కోడిపందాలు నిర్వహిస్తే చర్య ఉంటుందని హెచ్చరికలు జారీ చేయడమే కాకుండా కోళ్లకు కత్తులు కట్టే వారిని హెచ్చరించి గత సంవత్సరం నిర్వహించిన కోడిపందాల బరుల వద్ద హెచ్చరిక బోర్డులను సైతం ఏర్పాటు చేశారు. దీనితో ఈ సంవత్సరం కోడిపందాలు ఎక్కడా నిర్వహించరని పోలీసులు అనుమతులు ఇవ్వరని అందరూ భావించారు. కానీ పందెపు రాయుళ్లు మాత్రం వారి పని వారు చేసుకుంటూ పోతూ కోడిపందాలు పెద్ద ఎత్తున నిర్వహించడానికి సన్నాహాలు సోమవారం నుండి ప్రారంభించారు. అంతేకాకుండా శ్రీకాకుళం, పాపవినాశనం,వెలివోలు తదితర కృష్ణకరకట్ట ప్రాంతాలలో కోడిపందాలు నిర్వహించి కరకట్టను సైతం త్రవ్వేసిన సంఘటనలు చాలానే ఉన్నాయి. కానీ సంబంధిత ఆర్ సి కరకట్ట అధికారులు మాత్రం పట్టించుకోని పరిస్థితి ఏర్పడింది. దీనితో పందెపు రాయుళ్లు వారి ఇష్టానుసారంగా కరకట్టలను తవ్వి బాటలను ఏర్పాటు చేశారు. మరలా అదే తరహాలో కోడిపందాల నిర్వహణ సన్నాహాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈసారైనా అధికార యంత్రాంగం స్పందిస్తుందేమో వేచి చూద్దాం...!



ఫైల్ ఫొటోస్

# ప్రజా వ్యతిరేక చట్టాలను భోగిమంటల్లో దగ్ధం చేయండి



గుంటూరుజనవరి 12 (లక్ష్యం న్యూస్)

వి బిజీ రాంజీ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయాలని, లేబర్ కోడ్లను రద్దు చేయాలని, విద్యుత్తు సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ ప్రజా వ్యతిరేకమైన చట్టాలను భోగిమంటల్లో దగ్ధం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ,ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ,సిఐటియు జిల్లా కమిటీలు విజ్ఞప్తి చేశాయి . కేంద్రంలో బిజెపి ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని గొంతు నులిమి చంపివేసిందని అలాగే మహాత్మా గాంధీ పేరును తీసివేసిందని, 2005 ఉపాధి హామీ చట్టంలో ఉన్న అనేక ప్రయోజనాలను రద్దుచేసి కొత్త చట్టం తీసుకొచ్చి గ్రామీణ పేదలను మోసం చేశారని తెలిపారు. 125 రోజులు పనులు పెంచామని చెబుతూ ఆచరణలో డిమాండ్ ను బట్టి పని కాకుండా డబ్బును బట్టి పనులు నిర్ణయించారని దీనివల్ల ఉపాధి హామీ పనులు తగ్గిపోయే ప్రమాదం ఉందని, ఇది పథకంగా మార్చేశారని తెలిపారు. అలాగే గతంలో ఉన్న కేంద్రం 90 శాతం నిధులు రాష్ట్రం 10 శాతం నిధులను మార్చి కేంద్రం 60 శాతం నిధులు రాష్ట్రాలు 40 శాతం నిధులని నిర్ణయించారని దీనివల్ల రాష్ట్రాలు అసలే అప్పుల బాధతోటి ఇబ్బంది పడుతుంటే మరింత భారాన్ని పెంచే విధంగా ఈ నిర్ణయం ఉందని ఆచరణలో ఉపాధి పనులు తగ్గిపోయే ప్రమాదం ఉందని తెలిపారు .అలాగే లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మిక వర్గాన్ని మోసం చేశారని అలాగే రైతులకు విత్తన చట్టం విద్యుత్ సవరణ చట్టం తీసుకొచ్చేదానికి సిద్ధం చేశారని దీనివల్ల వ్యవసాయం ప్రమాదంలో పడే ప్రమాదం ఉందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజావ్యతిరేకమైన ఈ చట్టాలను భోగిమంటల్లో దగ్ధం చేయాలని వారు పిలుపునిచ్చారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక



### లక్ష్మీపురం పంచాయతీలో

# సంక్రాంతి ముగ్గుల పోటీలు







చల్లపల్లి జనవరి 12 లక్ష్యం న్యూస్సంక్రాంతి పండుగను పరిష్కరించుకొని సోమవారం కృష్ణాజిల్లా చల్లపల్లి మండలం లక్ష్మీపురం పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో సర్పంచ్ కొల్లూరు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు ఈ పోటీలలో అంగన్వాడి కార్యకర్తలతో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ రకాల ముగ్గులను వేసి వాటిని రంగురంగులుగా తీర్చిదిద్దారు

# జాతీయస్థాయిలో చీరాల క్రీడాకారుల సత్తా

## - ఎమ్మెల్యే కొండయ్య



**చీరాల జనవరి 12 లక్ష్యం న్యూస్:**

క్రీడలలోని వివిధ విభాగాలలో సత్తా చాటిన చీరాల క్రీడాకారులను చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య అభినందించారు.జాతీయ స్థాయిలో జరిగిన ఆల్ ఇండియా మాస్టర్స్ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్లో పసిడి,రజత పతకాలు సాధించి 2026 ఏప్రిల్ నెలలో థాయిలాండ్‌లో జరగనున్న వరల్డ్ మాస్టర్స్ అథ్లెటిక్స్‌కు ఎంపికయిన క్రీడాకారులను అభినందించారు. ఆల్ ఇండియా మాస్టర్ స్పోర్ట్స్ ఫెడరేషన్ వారు ఈ నెల 6 7 తేదీలలో హైదరాబాద్ గచ్చిబౌలిలో నిర్వహించిన క్రీడలలో వీరు ఆయా విభాగాలలో బంగారు రజిత పథకాలు సాధించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా అథెలెట్ విభాగంలోని పంబ నాగయ్య, సాంబశివరావు, శివ నారాయణ, ఎస్ కె రహమాన్, నాగరాజు, శ్రీనివాసరెడ్డి, ప్రదీప్ పిట్టు మాధవరావులు ఎమ్మెల్యేను కలవగా ఎమ్మెల్యే మాలకొండయ్య గారికి అభినందనలు తెలిపారు. థాయిలాండ్ లో పాల్గొనే క్రీడలలో విశిష్ట ప్రతిభ కనబరిచి దేశ ప్రతిష్టను నిలబెట్టి, రాష్ట్రానికి మంచి పేరును, చీరాలకు వన్నె తేవాలంటూ క్రీడాకారులలో స్ఫూర్తినింపారు.

# నూతన కార్యవర్గ సభ్యు కు అభినందనీయులు

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ జనవరి 12 ( లక్ష్యం ప్రతినిధి )కుత్బుల్లాపూర్ టియూడబ్ల్యూజే హెచ్-143 నూతన కమిటీ వారు ఈ రోజు సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ షాపూర్ నగర్ లోని ఆయన నివాసంలో మర్యాదపుర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా నూతన కార్యవర్గానికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజే హెచ్ -143 రాష్ట్ర నాయకులు శివాజీ, సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు సుధీర్ మంకాల, కుత్బుల్లాపూర్ టియుడబ్ల్యూజే హెచ్ 143 నూతన కమిటీ గౌరవ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణరెడ్డి, అధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి నాలేటి మాధవరెడ్డి, కోశాధికారి ఎర్రోళ్ల బాబు, ఉపాధ్యక్షులు బాన్సువాడ వెంకటేష్, జాయింట్ సెక్రటరీ ఎర్రం గుప్తా, కార్యవర్గ సభ్యులు పి శివ, ఎన్ శివ, రవీందర్, ప్రసాద్ గుప్తా, కె ప్రసాద్ తదితర జర్నలిస్టు పాల్గొన్నారు.తదనంతరం లిప్రజాజ్వాల తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను స్థానిక జర్నలిస్టతో కలిసి ఆవిష్కరించారు

# గద్ద పోతారం మున్సిపాలిటీ ఓటర్ల చివరి జాబితా

## ఆవిష్కరించిన మున్సిపల్ కమిషనర్ వెంకటరమయ్య



జిన్నారం జనవరి 12 ( లక్ష్యం ప్రతినిధి )జిన్నారం మండలం గడ్డ పోతారం పురపాలక సంఘం.. సోమవారం పుర పాలక సంఘ కార్యాలయం గడ్డపోతారం మున్సిపాలిటీ లో సాధారణ ఎన్నికలను పురస్కరించుకొని రాష్ట్ర ఎన్నికల కమీషనర్ ఆదేశానుసారం 18 వార్డ్ ల చివరి ఓటర్ల ఫోటో ఎలక్టోరోల్ పబ్లికేషన్ జాబితా గడ్డపోతారం మునిసిపాలిటి కార్యాలయంలో ప్రచురించడశీ జరిగింది ఈ కార్యక్రమము లో గడ్డపోతారం మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య ,మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి వార్డ్ ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంధి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# మన గ్రోమోర్ సెంటర్ వారి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీల్లో పాల్గొన్న

# ఐడిసి డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శినిలి అంకెం సురేష్



**మైలవరం 'జనవరి: 12 (లక్ష్యం ప్రతినిధి )**

మైలవరం నియోజకవర్గం జి.కొండూరు మండల పరిధిలోని వెల్లటూరు గ్రామం నందు మన గ్రోమోర్ సెంటర్, మైలవరం వారి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ పురస్కారించుకుని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని. అంకెం సురేష్ పాల్గొని, ముగ్గులను తిలకించి, బహుమతులను అందజేశారు, తానే స్వయంగా రంగవల్లులు తీర్చిదిద్దారు, అనంతరం నిర్వాహకులు శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో పగడాల రామకృష్ణ, గ్రోమోర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోడి పందాల ముసుగులో జరిగే విష సంస్కృతిని ఆపండి



**గుంటూరు జనవరి 12( లక్ష్యం న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ లో నేడు హైకోర్టు తీర్పులను లెక్క చేయకుండా రాజకీయ నేతలు కోడిపందాలు పేరుతో గుండాట, జూదం, బెట్టింగ్ లను ప్రోత్సహిస్తూ యువతలో విష సంస్కృతిని నింపటాన్ని ఆపాలని, బరులను ఏ రాజకీయ నేత ప్రారంభించడానికి ముందుకు రావద్దని పోలీస్ యంత్రాంగం స్వతంత్రంగా, స్వేచ్ఛగా పనిచేసే హైకోర్టు తీర్పులను అమలు చేయాలని జన చైతన్య వేదిక రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈనెల 12వ తేదీ గుంటూరులోని జన చైతన్య వేదిక హాలులో కోడిపందాలు, జూదం, బెట్టింగ్ నిర్వహణల పై జరిగిన చర్చా గోష్టికి జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ప్రధాన వక్తగా పాల్గొన్న జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, శాసనమండలి మాజీ సభ్యులు కె. ఎస్ లక్ష్మణరావు ప్రసంగిస్తూ తెలుగు ప్రజల సంస్కృతికి దర్పణంగా ఉండాల్సిన సంక్రాంతి పండుగలో కోడిపందాలు, జూదం, బెట్టింగ్ లు, గుండాట లాంటి విష బీజాలను నాటుతున్నారని అన్నారు. రాజకీయ నేతలు కొన్ని ప్రాంతాలలో పెద్ద ఎత్తున బరులను, క్యాసినో స్థాయిలో నిర్వహిస్తూ ఆదాయ వనరులుగా మార్చుకుంటున్నారని విమర్శించారు. ప్రత్యామ్నాయ ప్రజా సంస్కృతిని ప్రజలలో నెలకొల్పాలని ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ముగ్గుల పోటీలు లాంటివి నిర్వహించాలని సంక్రాంతి పండుగను సైతం కార్పొరేటీకరణ చేస్తూ వేలాది కోట్ల రూపాయలు జూదం, బెట్టింగ్ లలో చేతులు మారుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మౌనం పాటిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ గోదావరి జిల్లాలలో, కృష్ణ, గుంటూరు లలో కోడిపందాలు ఎక్కువగా జరుగుతున్నాయని, జంతు హింసా నిరోధక చట్టం 1960, ఆంధ్రప్రదేశ్ గేమింగ్ చట్టం 1974 ను పోలీస్ యంత్రాంగం ఏమాత్రం వినియోగించడం లేదన్నారు. బరుల వద్ద మద్యం వినియోగం గణనీయంగా పెరుగుతుందని, నేర ప్రవృత్తి, ఘర్షణలతో యువత నిర్వీర్యం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓట్ల కోసం, ఆదాయం కోసం రాజకీయ నేతలు బరులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. పెద్ద ఎత్తున కోడి పందాలు జరిగే ప్రాంతాలలో లాడ్జిల ధరలు రోజు కి 50 వేల నుండి లక్షకు పెరిగాయని, 2 వేల కోట్ల రూపాయల నుండి 3 వేల కోట్ల మధ్య బెట్టింగ్స్ జరిగే పరిస్థితి ఉందన్నారు. ప్రధాన ప్రాంతాలలో 10 లక్షల నుండి కోటి వరకు బెట్టింగ్ లు పెడుతున్నారని, కోడిపందాలలో పాల్గొన్న కోళ్ల ధరలు 50 వేల నుండి 2 లక్షల వరకు ధర పలుకుతుందన్నారు. అభ్యుదయ రచయిత సంఘం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ ప్రసంగిస్తూ కోడిపందాలు నేర ప్రవృత్తిని, క్రిమినల్ ధోరణిని, క్రూర మనస్తత్వాన్ని పెంచుతుందని ఈ ప్రమాదకర క్రీడకు వ్యతిరేకంగా దిక్కార స్వరం వినియోగించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. రాజ్యాంగ చర్చా వేదిక అధ్యక్షులు నడింపల్లి గురుదత్ ప్రసంగిస్తూ ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని యువత ఆన్ లైన్ గేమింగ్ కు అలవాటు పడి మానసిక రుగ్మతలతో, ఆత్మహత్యలకుపాల్పడుతుందన్నారన్నారు. ప్రోగ్రెసివ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సింగిరెడ్డి హనుమంత రెడ్డి ప్రసంగిస్తూ రాజ్యం జోక్యం చేసుకోకపోవడం వలన కోడిపందాలు, జూదం, బెట్టింగ్ లాంటి విష సంస్కృతి పెరుగుతుందన్నారు. న్యాయస్థానాల తీర్పులను అమలు చేయలేని నిస్సహాయ స్థితిలో నేటి ప్రభుత్వాలు ఉన్నాయన్నారు. ఈ చర్చా గోష్టి లో రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ కె.వి చలపతిరావు, బీసీ మహాజన సభ రాష్ట్ర అధ్యక్షులు వుగ్గం సాంబశివరావు, రిటైర్డ్ అధ్యాపకులు డాక్టర్ వి. సింగరావు, రాజ్యాంగ చర్చా వేదిక కార్యదర్శి అవధానుల హరి, ప్రముఖ సైకాలజిస్ట్ అడపా వేణుగోపాల్, కోవిడ్ ఫైటర్స్ వ్యవస్థాపకులు అల్లాబక్షు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# ఘనంగా స్వామి వివేకానదా జయంతి.



గుంటూరు సిటీ:జనవరి 12(లక్ష్యంన్యూస్)

పట్టాభిపురంలోని స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు తుంగ యస్వంత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి వారికి ఘనమైన నివాళులర్పించిన అనంతరం పారిశు ద్ధ కార్మికులకు సన్మానం చేయటం జరిగింది.బీజేపీ జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతి రావు మాట్లాడుతూ భారతదేశ గర్వకారణమైన మహానుభావుడు, యుగపురుషుడు స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఆయన ఆశయాలు, ఆలోచనలు నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. పార్లమెంట్ సంయోజక్ భీమినేని చంద్ర శేఖర్ మాట్లాడుతూ భారత సంస్కృతి, ఆధ్యాత్మిక విలువలను ప్రపంచానికి చాటి చెప్పిన మహాత్ముడు స్వామి వివేకానంద అని వారు అన్నారు.1893లో అమెరికాలోని చికాగోలో జరిగిన ప్రపంచ మతసమ్మేళనంలో "సోదరులారా, సోదరీమణులారా" అంటూ చేసిన ప్రసంగం ద్వారా భారతదేశ ఆధ్యాత్మిక శక్తిని ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప నాయకుడు స్వామి వివేకానంద అని యువతలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సేవాభావాన్ని నింపిన ఆయన సందేశాలు నేటికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు.ముఖ్యంగా వారు పిలుపు నిచ్చిన సూక్తి"లేవండి మేల్కొండి గమ్యాన్ని చేరేవరకు విశ్రమించకండి " అనే సూక్తి యువతకు శక్తినిస్తుంది అని అన్నారు.దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని, మానవసేవే మాధవసేవ అనే భావనతో ముందుకు సాగాలని స్వామి వివేకానంద తన జీవితమంతా బోధించారు అని యువత ఆయన ఆదర్శాలను జీవితంలో ఆచరించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువమోర్చ రాష్ట్ర నాయకులు కాయితీ ప్రదీప్,చల్లా కౌసిక్, జిల్లా నాయకులు ఎక్కల సాయి, రావులపల్లి గోపి, భయ్యపు రాజా, పాలెం రాజశేఖర్ పార్టీ నాయకులు ఈదర శ్రీనివాస్ రెడ్డి, కొక్కెర శ్రీనివాస్ యాదవ్, చరక కుమార్ గౌడ్, భజరంగ్ రామకృష్ణ, దేసు సత్యన్నారాయణ, నారాయణ రెడ్డి, మార్తా నరేంద్ర, కొర్ర శ్రీను నాయక్, నర్సింహా మూర్తి, మాలకొండయ్య, జగన్ మోహన్ ప్రభాకర్, సాంబయ్య, అబ్రహం,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# వీర్నాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా ముగింపు

## - విజేతలకు వీర్నాల ఫౌండేషన్ ఫౌండర్ శ్రీ వీర్నాల బాలాజీ చేతుల మీదుగా బహుమతుల ప్రదానం

**పెడన జనవరి 12 లక్ష్యం న్యూస్**





వీర్నాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2026 జనవరి 12వ తేదీన జడ్పీ హై స్కూల్ గ్రౌండ్, గూడూరులో నిర్వహించిన ముగ్గుల పోటీలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని తమ ప్రతిభ, ఓర్పు, సృజనాత్మకతతో అద్భుతమైన ముగ్గులను రూపొందించి ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా వీర్నాల ఫౌండేషన్ ఫౌండర్ శ్రీ వీర్నాల బాలాజీ గారు మాట్లాడుతూ..వీర్నాల ఫౌండేషన్ తరఫున గత మూడు రోజులుగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించాం.కానీ ఈ రోజు జరిగిన ముగ్గుల పోటీతోనే అసలైన పండగ వాతావరణం వచ్చినట్టు అనిపిస్తోంది.పాల్గొన్న మహిళల ఉత్సాహం చూసి ఎంతో ఆనందంగా, ముచ్చటగా ఉందిమన సంస్కృతి సంప్రదాయాలు ఇంకా కొనసాగుతున్నందుకు గర్వంగా ఉంది.వచ్చే సంవత్సరం ఈ కార్యక్రమాన్ని మరింత పెద్దగా, మరింత అందంగా నిర్వహిస్తామని హామీ ఇస్తున్నాను.పోటీలు ముగిసిన అనంతరం విజేతలకు నగదు బహుమతులను వీర్నాల ఫౌండేషన్ ఫౌండర్ శ్రీ వీర్నాల బాలాజీ గారు ముఖ్య అతిథులు మరియు న్యాయ నిర్ణేతలతో కలిసి అందజేశారు.మొదటి బహుమతి రూ. 25,000రెండవ బహుమతి రూ. 15,000మూడవ బహుమతి రూ. 10,000ముఖ్య అతిథులు మరియు న్యాయ నిర్ణేతలు గా వీరభద్ర చౌదరి ముళ్ళపూడి సినీ దర్శకులు రాజ్యలక్ష్మి తహసీల్దార్, గూడూరు,ఛాయా దేవి పినిశెట్టి కార్పొరేటర్,



4వ డివిజన్, మచిలీపట్నంకార్యక్రమాన్ని ప్రజలకు చేరువ చేసేందుకు సహకరించిన మీడియా మిత్రులకు వీర్నాల ఫౌండేషన్ కృతజ్ఞతలు తెలిపారు

# విధ్వంసం నుండి సుపరిపాలనకు - సియం

**బాపట్ల బ్యూరో జనవరి 12 లక్ష్యం న్యూస్:**
విధ్వంసమైన వ్యవస్థల నుండి సుపరిపాలన దిశగా అడుగులు వేస్తూ ప్రభుత్వాన్ని గాడిలో పెట్టామంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయము నుండి ముఖ్యమంత్రి అన్ని జిల్లాల కలెక్టర్లు తో పలు అంశాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ వివిధ అంశాలను ఉటంకించారు. 2025 ఏడాది మంచి ఫలితాలను ఇచ్చిందనీ ప్రజల ఆశల్ని నిలబెట్టామనీ వారిలో విశ్వాసాన్ని మళ్లీ కల్పించామన్నారు. అప్పు తీసుకునే వెసులుబాటు కూడా లేని పరిస్థితి నుంచి సూపర్ సిక్స్ ద్వారా సంక్షేమం, అభివృద్ధిని వేగంగా చేయగలిగామనీఈ ఏడాది కూడా మరింత కష్టించి పనిచేద్దామని పిలుపునిస్తున్నానన్నారు. తల్లికి వందనం ద్వారా రూ. 10,090 కోట్లను 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాలకు వేశామనీ, స్త్రీశక్తి ద్వారా 3.5 కోట్ల ప్రయాణాలు మహిళలు చేశారనీ, దీని కోసం ఇప్పటి వరకూ రూ. 1114 కోట్లు వ్యయం చేశామన్నారు. అన్నదాత సుఖీభవ ద్వారా 46 లక్షల మంది రైతులకు రూ. 6,310 కోట్లు జమ చేశామనీదీపం 2.0 ద్వారా 2 కోట్ల సిలిండర్లను ఇప్పటికి పంపిణీ చేయగలిగాం, దీనికి రూ. 2684 కోట్లు వ్యయం చేశామన్నారు. ఏడాదిన్నరలో రూ. 50 వేల కోట్ల మేర సామాజిక పెన్షన్లను అందించటంలో సంక్షేమంలో కొత్తమైలు రాయిని సాధించామన్నారు. 70 వరకూ పెద్ద పథకాలు, కార్యక్రమాలు, పనులు చేశామని, అమరావతిని స్మశానం అని, ఎడారని ఎగతాళి చేశారనీ.. కానీ ఇదో స్ఫూర్తిదాయక ప్రాజెక్టన్నారు. అభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తున్నాం. పోలవరం అత్యద్భుతమైన ప్రాజెక్టు, ఈ ప్రాజెక్టు పూర్తి అయితే దక్షిణ భారత్‌లో ఏ రాష్ట్రమూ మనతో పోటీ పడలేదని తెలిపారు. ప్రతీ ఏటా 3 వేల టీఎంసీల మేర నీరు వృధాగా సముద్రంలోకి వెళ్తోంది. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీరు ఇవ్వటం ద్వారా శ్రీశైలంలోని నీటిని పొదుపు చేసి రాయలసీమకు ఇస్తున్నామన్నారు. నల్లమల సాగర్ ద్వారా రాయలసీమ, ప్రకాశం తదితర ప్రాంతాలకు నీరు ఇచ్చే అవకాశం ఉందిని, ఈ ప్రాజెక్టు ద్వారా ఎవరికీ నష్టం లేదనీ, ఎగువ నుంచి వదిలిన నీళ్లు పోలవరం నుంచి నల్లమల సాగర్ కు తీసుకెళ్లి వాడుకుంటే తప్పేంటన్నారు. పోలవరంలో మిగిలిన నీళ్లు తెలంగాణా రాష్ట్రం కూడా వినియోగించుకునే అవకాశం ఉంటుందితెలంగాణ ప్రాజెక్టులు కట్టినప్పుడు నేనెప్పుడు అడ్డు చెప్పలేదు,రెండు తెలుగు రాష్ట్రాలూ గోదావరి జలాలను సమర్ధంగా వినియోగించుకోవచ్చనీ,పుష్కరాల్లోగా పోలవరం ప్రాజెక్టును నిర్మించి జాతికి అంకితం చేస్తామన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు కూడా త్వరలోనే జాతికి అంకితం చేస్తామనీ, అలానే విశాఖ స్టీల్ ప్లాంట్ ను కేంద్ర సహకారంతో రూ. 12 వేల కోట్ల సాయంతో దానిని కాపాడుకున్నామని తెలిపారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల సెంటిమెంట్ ఆ ప్లాంట్ ను నిలబెట్టి తీరుతాందేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం పెట్టుబడులు ఏపీకే వచ్చాయనీ,పెట్టుబడులకు డెస్టినేషన్ గా ఆంధ్రప్రదేశ్ మారిందనీ, సీఐఐ ద్వారా చేసుకున్న ఒప్పందాలు అన్నీ సాకారం అయితే 16 ల క్షల మందికి ఉద్యోగాలు వస్తాయని వివరించారు. ఎస్ఐపీబీ ద్వారా 8.74 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం కూడా ఇచ్చాం,వీటి ద్వారా కూడా




పెద్ద ఎత్తున ఉద్యోగాలు వస్తాయనీ,గూగుల్ కూడా 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులతో ఏఐ డేటా సెంటర్ ను విశాఖలో ఏర్పాటు చేస్తోందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావటంలో కృషి చేసిన అధికారులు, ప్రభుత్వ విభాగాలను అభినందించారు. అమరావతిలో క్వాంటం వ్యాలీకి త్వరలో ఫౌండేషన్ వేస్తాం. ఆరు నెలల్లో క్వాంటం కంప్యూటర్ ఇక్కడి నుంచి పనిచేస్తుందని తెలిపారు. విద్యుత్ కొనుగోలు ధరను గణనీయంగా తగ్గించగలిగామనీ భవిష్యత్తులో రూ. 1.19 పైసల మేర యూనిట్ కొనుగోలు ధర తగ్గించటం లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రిజర్వాయర్లలోనూ 970 టీఎంసీలను నింపగలిగామనీ రాయలసీమలోనూ పెద్ద ఎత్తున నీటిని నిలిపామన్నారు. 12 శాతానికి పైగా గత ఏడాది వృద్ధి సాధించగా, ఈసారి రెండో త్రైమాసికంలోనే 11.28 గ్రోత్ రేట్ సాధించామనీ, కానీ మన లక్ష్యం 16 శాతం వృద్ధి రేటనీ దానికి అనుగుణంగా పనిచేయాలని కోరుతున్నానన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గేర్ మార్చి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం తీసుకువచ్చాం, అలాగే పౌరసేవల్లో కూడా స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సు సాధించగలిగితే 2026 మరింత మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలను రాజముద్రతో జారీ చేస్తున్నామనీ, గతంలో ఫోటోలు వేసుకుని ఇష్టానుసారంగా వ్యవహరించారన్నారు. రెవెన్యూ రికార్డులను ప్రక్షాళన చేస్తున్నాం, అలాగే రీసర్వే ప్రక్రియను కూడా వేగంగా చేపడుతున్నాంఅన్నారు. గతంలో ఎన్టీఆర్ మునసబు, కరణాల వ్యవస్థను రద్దు చేసి రెవెన్యూ విభాగాన్ని ప్రక్షాళన చేశారు, ఈ 2026 ఏడాదిలో ల్యాండ్ రికార్డులను పూర్తిగా ప్రక్షాళన చేస్తామనీ,రిజిస్ట్రేషన్ విభాగంలోనూ పూర్తి పారదర్శకంగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామనీ,టెక్నాలజీ వినియోగించుకుని పూర్తి పారదర్శకంగా ఈ వ్యవస్థను మారుస్తామన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో వేగంగా దస్త్రాలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాననీ,వీబీ జీ రామ్ జీ ఉపాధి హామీ చట్టాన్ని సమర్ధంగా వినియోగించుకోవాలనీతద్వారా కమ్యూనిటీ ఆస్తులు మరింతగా పెరిగే అవకాశం ఉంటుందన్నారు. 25 ఏళ్ల క్రితమే పీపీపీ విధానంలో జాతీయ రహదారుల నిర్మాణం ప్రారంభమైందనీఇవాళ గిన్నిస్ రికార్డును సాధించే దిశగా రహదారుల నిర్మాణం



జరుగుతోందని పేర్కొన్నారు. చేసిన పనులు సమర్ధంగా ప్రజలకు చెప్పుకోవటం ముఖ్యంకలియుగ వైకుంఠం తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వేంకటేశ్వరస్వామిపై ప్రజలకు అంత నమ్మకంఅలాంటి క్షేత్రాన్ని అపవిత్రం చేసే ప్రయత్నాలు జరిగాయనీ, పరకామణిలో దొంగతనం జరిగితే సమర్ధించే ప్రయత్నం చేశారన్నారు. కల్తీ నెయ్యితో ప్రసాదం తయారీ, ఖాళీ మద్యం బాటిళ్లను తిరుమలలో పెట్టడం లాంటి దుర్మార్గపు పనులకు పాల్పడి,దేవుడితో కూడా రాజకీయం చేయడం చాలా బాధాకరం.. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సవాళ్లను అధిగమిస్తూ 2026 అత్యుత్తమ ఏడాదిగా నిలిచేలా మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పనిచేయాలంటూ ప్రసంగాన్ని ముగించారనిబాపట్ల జిల్లా సమాచారం పౌర సంబంధాల అధికారి ప్రచురించారు. ఈ వీక్షణా సమావేశంలోబాపట్ల కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హల్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్,జాయింట్ కలెక్టర్ భావన, డి ఆర్ ఓ. జి. గంగాధర్ గౌడ్, సి పి ఓ. ఏ. ఎస్. రాజు, డి యం & హెచ్ ఓ. డాక్టర్ విజయమ్మ,జిల్లా స్కిల్ డేవెలెప్మెంట్ అధికారిణి మాధవి,జిల్లా ఇంచార్జి వ్యవసాయ అధికారిణి అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు. కాగా మరోవైపు సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ భావన విశిష్ట ఆధ్వర్యంలో నిర్వహించిన పి జి ఆర్ ఎస్ కి జిల్లా వ్యాప్తంగా 566 అర్జీలు అందినట్లు వాటిని వెంటనే పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆయా అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. అలానే గణతంత్ర దినోత్సవం వేడుకలను జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

## విద్యుత్ అంతరాయాలకు
# చెక్ పెట్టిన కూటమి ప్రభుత్వం
### - ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చిత్రపటానికి పాలాభిషేకం





**మోపిదేవి: జనవరి 12 లక్ష్యం న్యూస్**
గ్రామాలలో విద్యుత్ అంతరాయాలకు కూటమి ప్రభుత్వం చెక్ పెట్టిందని సర్పంచ్ కోసూరు అనూష అన్నారు. మోపిదేవి మండల పరిధిలోని కోసూరువారిపాలెం గ్రామంలో కేంద్ర ప్రభుత్వ పథకమైన "పునరుద్ధరించబడిన పంపిణీ రంగ పథకం " ( RDSS ) కార్యక్రమాన్ని సర్పంచ్ అనూష సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక కూటమి నాయకులు అలాగే గ్రామస్తులతో కలిసి అనూష 24 గంటల విద్యుత్ సరఫరాను ప్రారంభించారు. అనంతరం అవనిగడ్డ శాసనసభ్యులు, రాష్ట్ర శాసనసభ ఎథిక్స్ కమిటీ చైర్మన్ మండలి బుద్ధప్రసాద్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. తమ గ్రామ అభివృద్ధికి బుద్ధప్రసాద్ కృషి చేస్తున్నారని సర్పంచ్ అనూష కొనియాడారు. నాగాయతిప్ప టౌన్ ఫీడర్ పరిధిలోని కోసూరువారిపాలెం గ్రామపంచాయతీకి త్రీ ఫేస్ విద్యుత్ అమర్చడం వలన 24 గంటల పాటు గ్రామంలో విద్యుత్ సరఫరా అవుతుందని =ఋూ నాగాయతిప్ప టౌన్ ఫీడర్ ఇంజనీరింగ్ సహాయకులు సురేష్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు సనకా వెంకట రాజేష్ బాబు, ఉప సర్పంచ్ కోసూరు రాధాకృష్ణమూర్తి, గ్రామ ప్రముఖులు కోసూరు శివనాగమల్లేశ్వరరావు, పిఎసిఎస్ చైర్మన్ కోసూరు నాగమల్లేశ్వరరావు, బిజెపి మండల అధ్యక్షులు సనకా ప్రశాంత్, కోసూరు మునీంద్ర, యక్కటి రామాంజనేయులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు యక్కటి హనుమాన్ ప్రసాద్, గరికిపాటి కృష్ణ ప్రసాద్, కోసూరు రామారావు, కోసూరు పవన్, కోసూరు అమలేశ్వరరావు, సనకా జనార్ధనరావు, కోసూరు వేణుగోపాలరావు, బడే వినయ్, బడే రామకృష్ణ, విద్యుత్ శాఖ సహాయకులు డొక్కు శివరామకృష్ణ, భోగిరెడ్డి రాజా, కోసూరు పున్నయ్య, కోసూరు రేణుకయ్య, కోసూరు రామాంజనేయులు, మేస్త్రి మునిపల్లి శ్రీనివాసరావు లతో పాటు పెద్ద సంఖ్యలో కూటమి పార్టీల శ్రేణులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వీరగాథ 5.0 విజయం జిల్లాకు గర్వకారణం - కలెక్టర్



**బాపట్ల బ్యూరో జనవరి 12 లక్ష్యం న్యూస్:**
జాతీయస్థాయిలో ప్రథమ బహుమతి అందుకున్న బాపట్ల జిల్లా విద్యార్థిని మనరాష్ట్రం,మన జిల్లా ప్రతిష్టను దేశవ్యాప్తంగా ఇనుమడింప చేసిందనికలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ప్రశంసించారు. వీరగాథ 5.0 జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన కె. వెంకట రమ్యనుసోమవారం జిల్లా కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ విద్యార్థినిని అభినదించారు. వివరాల్లోకి వెళితేబాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలంలోని ఏ పి ఆర్ ఎస్ (గర్ల్స్) పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న కె. వెంకట రమ్య జాతీయ స్థాయి వీర గాథ 5.0 (కవిత్వ విభాగం) పోటీలలో ప్రథమ బహుమతి (సూపర్100) సాధించి జిల్లాకు గర్వకారణమని తెలిపారు. వీర గాథ 5.0 కార్యక్రమంలో దేశవ్యాప్తంగా వివిధ స్థాయిలలో పోటీలు నిర్వహించగా, జాతీయ స్థాయిలో మొత్తం 100 మంది విజేతలను (సూపర్100) ఎంపిక చేశారు. అలాగే, జాతీయ స్థాయి విజేతలను భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ మరియు రక్షణ మంత్రిత్వ శాఖ సంయుక్తంగా 2026 జనవరి 26న రిపబ్లిక్ డే సందర్భంగా న్యూఢిల్లీలో సత్కరించనున్నారు. విజేతకు రూ. 10,000/- నగదు బహుమతితో పాటు ధ్రువపత్రం అందజేయబడుతుందని తెలిపారు. విద్యార్థిని కె. వెంకట రమ్య దేశవ్యాప్తంగా ప్రథమ స్థానం సాధించిన సందర్భంగా పలువురు విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి శివబాబు, సమగ్ర శిక్ష అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ బి. మోసెస్, అలాగే ఏ పి ఆర్ ఎస్(గర్ల్స్) పాఠశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

# చివరి రోజుకు చేరుకున్న సంక్రాంతి సంబరాల క్రీడలు



చిలకలూరిపేట, జనవరి - 12 (లక్ష్యం న్యూస్ ):-





ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సంక్రాంతి సంబరాలు టిడ్కో గృహాల సముదాయం నందు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ టిడ్కో గృహాల సముదాయం నందు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మన ఇల్లు - మన సంక్రాంతి తో గత రెండు రోజుల నుంచి సంక్రాంతి సంబరాలు నిర్వహించడం జరుగుతుంది. సంక్రాంతి సంబరాలలో భాగంగా సోమవారం ఉదయం మూడోరోజు లో భాగంగా లీగ్ మ్యాచెస్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ రఫాని హాజరయ్యారు. తదనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని కాయిన్ తో హెడ్ అండ్ టాస్ వేసి క్రీడను ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రఫానీ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని శరీర దృఢత్వాన్ని పెంపొందిస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, క్రీడాభిమానులు టిడ్కో సముదాయ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# బాలికల చదువు కొన్ని తరాలకే వెలుగునిస్తుంది :- ప్రత్తిపాటి

**- కస్తూర్బా గాంధీ విద్యాలయంలో రూ. 1.60 కోట్లతో నిర్మించనున్న అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి**











చిలకలూరిపేట జనవరి -12 (లక్ష్యం న్యూస్ ):- బాలికలు విద్యతో పాటు అన్నిరంగాల్లో బాలురకు ధీటుగా రాణించాలని, ఆడపిల్లలు చదువుకుంటే వారి కుటుంబాలతో పాటు. భవిష్యత్ తరాలకు కూడా వెలుగులు పంచగలరని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సోమవారం ఆయన చిలకలూరిపేట మండలం పోతవరంలోని కస్తూర్బా గాంధీ బాలికల హాస్టల్, విద్యాలయంలో నూతనంగా రూ. 1.60 కోట్లతో నిర్మించనున్న అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం విద్యార్థినులు, గ్రామస్తుల్ని ఉద్దేశించి మాట్లాడారు. చదువు వల్ల బాలికలకు సమాజంపై అవగాహన పెరుగుతుందని, తమ హక్కులు బాధ్యతలు తెలుసుకోవడంతో పాటు కుటుంబనిర్వహణను సమర్థవంతంగా నడిపించగలరని ప్రత్తిపాటి తెలిపారు. పాఠశాలలో ఉన్నప్పుడే ప్రతి బాలిక ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని తన విద్యాభ్యాసం కొనసాగించాలని ప్రత్తిపాటి సూచించారు. విద్యాబుద్ధులు నేర్చిన బాలికలు ఉన్నత లక్ష్యాలతో భవిష్యత్ ను బాగా తీర్చిదిద్దుకుంటారని, తద్వారా తమ కాళ్లపై తాము నిలబడి, స్వశక్తితో జీవితంలో రాణించగలరని ఈ సందర్భంగా ప్రత్తిపాటి పేర్కొన్నారు. మంత్రి లోకేష్ కృషి వాళ్ళ విద్యా వ్యవస్థలో అనేక మార్పులు చేసి విద్యార్థుల అభ్యున్నతికి తోడ్పడుతున్నారని ప్రత్తిపాటి తెలిపారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, గ్రామ ప్రెసిడెంట్ హజరత్, సైదులు, బాజీ , కరీముల్లా, బుజ్జి, చౌదరి, మున్నా గ్రామ నాయకులు, ఏఈ శివ, అంజిరెడ్డి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు
## : పట్టణ సీఐ వెంకటరమణ



మాచర్ల లక్ష్యం ప్రతినిధి:పట్టణ శివారు ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాల నివారణకు పట్టణ సీఐ తురక వెంకటరమణ (గబ్బర్ సింగ్) ప్రత్యేక చర్యలను చేపట్టారు. శివారు ప్రాంతాలైన ఆర్టీసీ గ్యారేజ్, గుంటూరు రోడ్డు దగ్గర తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో సీఐ వెంకటరమణ సోమవారం స్థానిక ఆర్టీసీ గ్యారేజ్ దగ్గర ప్రమాద నివారణకు, వాహనాల వేగాన్ని తగ్గించేందుకు రోడ్డు మార్గంలో రేడియం స్టిక్కరింగ్ ఉండే డ్రమ్ములను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటరమణ మాట్లాడుతూ ఆర్టీసీ గ్యారేజ్ వద్ద గుంటూరు రోడ్డు నందు శివారు ప్రాంతాలలో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా ప్రమాద నివారణకు వాహనాల వేగాన్ని తగ్గించేందుకు రహదారిపై రేడియం స్టిక్కరింగ్ వేసిన డ్రమ్ములను ఏర్పాటు చేశామన్నారు. అలానే సంక్రాంతి సందర్భంగా ఊర్లకు వెళ్లేవారు తమ ఇంట్లో ఉన్న విలువైన వస్తువులను తమవెట తీసుకెళ్లడం కానీ, బ్యాంకు లాకర్లో భద్రపరుచుకోవటం కానీ చేయాలని సూచించారు. మీరు ఊరికి వెళ్లేటప్పుడు పోలీస్ స్టేషన్లో తెలియజేస్తే మీ ఇంటి పరిసరాలలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. ఇంటి పరిసరాలలో కొత్త వ్యక్తులు సంచరిస్తూ అనుమానాస్పదంగా వ్యవహరిస్తే తక్షణమే పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రమాద నివారణకు చర్యలు చేపట్టిన సీఐ వెంకటరమణను వాహనదారులు ప్రజలు అభినందిస్తున్నారు.

# కలెక్టర్ ను కలసిన టూరిజం అధికారి



బాపట్ల బ్యూరో జనవరి 12 లక్ష్యం న్యూస్:జిల్లాస్థాయి టూరిజం అధికారిగా నియమితులైన ఎస్. కె. అలీ అజగర్ సోమవారం జిల్లా కలెక్టర్ చాంబర్ నందు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా జిల్లాలో టూరిజం అభివృద్ధి సంబంధిత అంశాలను చర్చించుకున్నారు.

# గుడ్ మార్నింగ్ చిలకలూరిపేట కార్యక్రమం







చిలకలూరిపేట, జనవరి - 12 (లక్ష్యం న్యూస్):- శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు టీడీపీ పట్టణ అధ్యక్ష,కార్యదర్సులుగుడ్ మార్నింగ్ చిలకలూరిపేట కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం ఉదయం 6-30 గంటల నుంచి 8-00 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్,ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, 21వ వార్డులో క్లస్టర్,యూనిట్, అధ్యక్ష,కార్యదర్సులు,బూత్ కన్వీనర్లు మరియు ముఖ్య నాయకులను కలుపుకొని పర్యటిస్తూ స్థానికంగా ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.వార్డులో కావలసిన రోడ్లు,డ్రైన్లు నోట్ చేసుకొని శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకువెళ్తామని తెలియజేశారు.కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జీ కొత్త కోటేశ్వరరావు,క్లస్టర్ ఇంచార్జీ షేక్ మస్తాన్ వలి, కో క్లస్టర్ సయ్యద్ వాహబ్,షేక్ ముస్తఫా, శిఖ నాగరాజు,మద్ది వెంకట అప్పారావు, బడేమియా,వరికూటి శ్రీకాంత్,నరవర్య బాలాజీ సింగ్,వార్డు సభ్యులు కనమద్లపూడి రమేష్ , కౌన్సిలర్ కనమర్లపూడి తిరుమల,కొత్తూరు హరికృష్ణ కాటబత్తిన శ్రీనివాసరావు,అవ్వారు లక్ష్మణ,సూర్యారావు రేవతి,మల్లికార్జున రావు,రంగా, అప్పారావు,కొత్త కోటేశ్వరరావు,మద్ది శ్రీనివాసరావు, శివతేజ,అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు లో ఉచిత ఓ. పి కార్డు



**గుంటూరు సిటీ:జనవరి 12(లక్ష్యం న్యూస్)**

లక్ష్మీపురంలోని త్యాగరాయ కళావేదిక నందు జరిగిన దేశంలోనే మొట్టమొదటి ఉచిత ఓపి హెల్త్ కార్డు గుంటూరులో ప్రారంభించడం జరిగింది దీనిని ప్రారంభించిన వారిలో వైద్యశ్రీ కంపెనీ సీఈవో పరిమి గిరి అలాగే కంపెనీ ప్రతినిధులు గణేష్ చంద్ర గారు వంశీ మరియు గుంటూరు డీలర్ రమణమూర్తి అలాగే ఈ కార్డు ను ప్రారంభించిన ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ శ్రీ శ్రీధర్ బాబు మరియు రిటైర్డ్ రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ రాఘవ బాబు అలాగే శ్రీ చైతన్య ప్రిన్సిపాల్ శ్రీ రామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగ వైద్యశ్రీ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ వైద్యశ్రీ హెల్త్ కార్డును ఉపయోగించి ఏ రకమైన ఆరోగ్య సమస్యల పైన పూర్తి పరిష్కారం చూపిస్తుందని ఈ వైద్య శ్రీ హెల్త్ కార్డు ద్వారా 25 రకాల స్పెషాలిటీస్ లో 150 ప్రముఖ హాస్పిటల్స్ నందు 200 మందికి పైగా స్పెషలిస్ట్ డాక్టర్ నుంచే దాదాపుగా 700 పైచేత ఓపి కన్సల్టేషన్లు పొందవచ్చునని కంపెనీ ప్రతినిధులు తెలియజేశారు. ఈ వైద్య శ్రీ హెల్త్ కార్డు సేవలను గుంటూరు జిల్లాలోని ప్రజలందరూ ఈరోజు నుంచి ఉపయోగించుకోగలరని శ్రీపరిమి.తెలియజేశారు. ఈ హెల్త్ కార్డును అందరికీ అందుబాటులో 699కే ఉంచుతున్నట్లు దానితోపాటు దీనికి గ్లూకోమీటర్లను కూడా ఫ్రీగా ప్రారంభ ఆఫర్ కింద కస్టమర్లకు అందజేస్తున్నట్టుగా తెలియజేశారు పరిమితంగా ఉండే ఈ ఆఫర్ ని కస్టమర్లు అందరూ ఉపయోగించుకోవాల్సిందిగా కంపెనీ ప్రతినిధులు తెలియజేశారు

# చివరి దశకు కల్తీ నెయ్యి కేసు

తిరుమల, జనవరి 12,(లక్ష్యం న్యూస్)

తిరుమల లడ్డూ వివాదానికి సంబంధించిన కేసు విచారణ తుది దశకు చేరుకుంది. సిబిఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ చేపడుతున్న సంగతి తెలిసిందే. గత కొన్ని నెలలుగా తిరుపతిని కేంద్రంగా చేసుకొని ఈ ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ కొనసాగుతోంది. దీనిని సిబిఐ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. కేసు విచారణ ఒక కొలిక్కి వచ్చింది. ఈ కేసులో ప్రధాన నిందితుడికి కోర్టు బెయిల్ నిరాకరించడం.. తుది దశకు చేరుకున్నట్లు ప్రత్యేక దర్యాప్తు బృందం సంకేతాలు పంపించింది. అయితే ఈ కేసు విచారణలో భాగంగా సంచలనాలు నమోదయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. తిరుమల లడ్డు తయారీలో వాడే నెయ్యిలో జంతు కొవ్వు కలిసిందన్న ఆరోపణలు వచ్చాయి. అయితే జంతు కొవ్వుకు సంబంధించిన అంశం బయటకు రాలేదు కానీ.. నెయ్యి మాత్రం కల్తీ అయిందని స్పష్టమైన ఆధారాలు దొరికాయి. అయితే ఈ కేసు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీగా డ్యామేజ్ చేసింది.వైసీపీ హయాంలో టీటీడీ ప్రతిష్టకు మంటగలిపే చాలా రకాల చర్యలు జరిగాయన్నది ప్రధాన ఆరోపణ. అన్యమత ప్రచారం తో పాటు టీటీడీలో చాలా రకాల అవకతవకలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. ఇటువంటి నేపథ్యంలో ఏపీ సీఎం చంద్రబాబు వైసీపీ హయాంలో జరిగిన వ్యవహారం పై మాట్లాడారు. తిరుమల లడ్డు తయారీకి సంబంధించిన నెయ్యిలో జంతు కొవ్వు వాడారని ఆరోపణలు చేశారు. అప్పట్లో ప్రకంపనలకు దారితీసాయి ఆ వ్యాఖ్యలు. అయితే ఈ ఆరోపణలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అలర్ట్ అయింది. ఏకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. కానీ సిబిఐ నేతృత్వంలోని దర్యాప్తు కావాలని వైసిపి కోరింది. దీంతో కోర్టు సిబిఐ నేతృత్వంలోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాధికారులతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. గత కొన్ని నెలలుగా సిట్ విచారణ చేపడుతోంది. అయితే ఇది తుది దశకు విచారణ వచ్చినట్లు తెలుస్తోంది.అప్పట్లో టిటిడిలో పనిచేసిన ఓ అధికారి నెయ్యి సరఫరా చేసిన సంస్థల నుంచి భారీగా వసూళ్లకు పాల్పడినట్లు విచారణలో తేలినట్లు సమాచారం. అయితే దాదాపు 80 లక్షల రూపాయలకు పైగా లావాదేవీలకు సంబంధించి ఆధారాలు సేకరించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే అప్పన్న అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని వివరాలు సేకరించారు. తెర వెనుక పెద్ద వ్యక్తుల ప్రమేయాన్ని కూడా గుర్తించినట్లు సమాచారం. మరోవైపు సిబిఐ ఉన్నతాధికారులు ఢిల్లీ నుంచి తరచూ వస్తున్నారు. ఇంకోవైపు కోర్టు ప్రధాన నిందితుడికి సంబంధించి బెయిల్ తిరస్కరించింది. ఇటువంటి పరిస్థితుల్లో కేసు విచారణ తుది దశకు చేరినట్లు స్పష్టమవుతోంది. ..

# అభివద్ధిపై అసూయతోనే జగన్ దుష్ప్రచారం :- ప్రత్తిపాటి

**- ప్రజల ఆస్తుల్ని కబళించే ప్రయత్నమే జగన్ ను 11 స్థానాలకు పడేసింది.లి పట్టాదారు పాసు పుస్తకాల తప్పుల్ని రెవెన్యూ యంత్రాంగం త్వరగానే సరిచేస్తుంది.**

**- యడ్లపాడు మండలం తిమ్మాపురంలో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీచేసి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఎంపీ లావు.**

**- బొడ్డురాయి వార్షికోత్సవంలో పాల్గొని ప్రజలకు అన్నవితరణ చేసిన మాజీమంత్రి, ఎంపీ.**



చిలకలూరిపేట, జనవరి -12 (లక్ష్యం న్యూస్ ):- ప్రభుత్వ సొమ్ముతో పాటు తమ ఆస్తులకు రక్షణ లేకుండా చేసిన జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనను ప్రజలు ఎప్పటికీ మరువలేరని, కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్నఆదరణ, చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేకే అసూయంతో జగన్ దుష్ప్రచారం చేస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సోమవారం ఆయన నరసరావు పేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, కూటమి నాయకులతో కలిసి యడ్లపాడు మండలం తిమ్మాపురంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీలిద్దరూ ప్రభుత్వ నిధులు, గివింగ్ బ్యాక్ టూ సొసైటీ స్వచ్ఛంద సంస్థ, పలువురు దాతల సహకారంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఇరువురూ రాజుమద్రతో ముద్రించిన ప్రభుత్వ పట్టాదారు పాసు పుస్తకాలను స్వయంగా రైతులకు అందచేశారు. తర్వాత గ్రామంలోని బొడ్డురాయి వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని అన్నదానాన్ని ప్రారంభించి, భక్తులకు అన్నవితరణ చేశారు. స్థానిక ప్రభుత్వోన్నత పాఠశాలలో అభివృద్ధి పనులు ప్రారంభించిన అనంతరం ఇరువురూ విలేకరులతో మాట్లాడారు. లిప్రజల ఆస్తులు కబళించాలన్న ప్రయత్నమే జగన్ ను 11 స్థానాలకు పడేసిందిలి:- ప్రజల భూములు, ఆస్తులు కబళించాలన్న ప్రయత్నమే జగన్ ను 11 స్థానాలకు పడేసిందని, ల్యాండ్ టైటిల్ యాక్ట్ తీసుకురావడం ద్వారా జగన్ తన పతనానికి తానే నాంది పలికాడన్నారు. పాసు పుస్తకాల్లోని తప్పులపై రైతులెవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, రెవెన్యూ యంత్రాంగం వీలైనంత త్వరగా సమస్య పరిష్కరిస్తుందన్నారు. జగన్ తన ఫొటోతో పాస్ పుస్తకాలు వేసుకుంటే. కూటమిప్రభుత్వం ప్రభుత్వ రాజముద్రతో వాటిని ముద్రించిందన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నతపాఠశాల విద్యార్థులకు అవసరమైన క్రీడా సామగ్రిని అందించేందుకు దాతలు ముందుకొచ్చారని చెప్పారు. గ్రామస్తులకు అవసరమైన శ్మశాన స్థలాన్ని 25 లక్షల రూపాయలతో కొనుగోలు చేసి, మరో రూ.30 లక్షలతో దాన్ని అభివృద్ధి చేయనున్నట్టు ప్రత్తిపాటి తెలిపారు. గ్రామస్తులు అయిన ఆలూరి శ్రీనివాసరావు పేదల ఇళ్ల స్థలాల కోసం 2 ఎకరాలు దానం చేయడానికి ముందుకురావడంపై ప్రత్తిపాటి ఆయన్ని ప్రత్యేకంగా అభినందించారు. రూ.5 లక్షలతో ఏర్పాటు చేసిన తాగునీటి పథకాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం సంతోషాన్నిచ్చిందన్నారు. దళితవాడలో వాలీబాల్ కోర్టును కూడా అభివృద్ధి చేశారన్నారు. గ్రామాభివృద్ధికోసం గ్రామస్తులంతా ఐక్యంగా పనిచేయడం నిజంగా గర్వించాల్సిన విషయమన్నారు. మాజీ ఐఏఎస్ అధికారి ముద్దన సాంబశివరావు, బొడ్డపాటి సాంబశివరావులు తిమ్మాపురంతో పాటు, నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ ప్రజల మనసులు గెలిచారని ప్రత్తిపాటి ప్రశంసించారు. నారా-నందమూరి కుటుంబాలకు తిమ్మాపురం గ్రామం అత్యంత ప్రీతిపాత్రమైనదని ప్రత్తిపాటి చెప్పారు. త్వరలోనే గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనల ప్రారంభోత్సవానికి మంత్రి లోకేశ్ సతీమణి బ్రాహ్మణిని ఆహ్వానించనున్నట్టు ఆయన తెలిపారు. లిఐక్యతే అభివృద్ధి పథాన నిలిపింది : ఎంపీ లావులితిమ్మాపురం గ్రామాభివృద్ధిలో గ్రామస్తులు ఐక్యత చూస్తే ముచ్చటేస్తోందని, వారందరి సమష్టి సహకారమే నేడు గ్రామాన్ని అభివృద్ధిపథాన నిలిపిందని ఎంపీ లావు శ్రీ కష్ణ దేవరాయలు తెలిపారు. గ్రామాభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించడంలో ఎప్పుడూ ముందే ఉంటానని ఆయన చెప్పారు. అభివృద్ధిలో తిరుగులేని విధంగా తిమ్మాపురం మారాలని, నియోజవకర్గంతో పాటు జిల్లాకే ఆదర్శంగా నిలవాలని ఎంపీ ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మద్దిరాల మ్యాని, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు కుర్రా రత్తయ్య, తేళ్ల సుబ్బారావు, పోపూరి వెంకయ్య, కందిమల్ల రఘురామారావు, ముద్దన నాగేశ్వరరావు, బ్రహ్మయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు బాలినేని శేఖర్, ఎంపీటీసీ రాజేష్, రాజేశ్వరి, సర్పంచి ప్రభావతి, గ్రామ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 24 లక్షల మెట్రిక్ టన్నులు ఇసుకను

## ప్రజలకు అందుబాటులోనికి తీసుకొచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి....

మచిలీపట్నం జనవరి 12:(లక్ష్యం న్యూస్)

జిల్లాలో మరో కొత్త రీచ్ లను గుర్తించి 24 లక్షల మెట్రిక్ టన్నులు ఇసుకను ప్రజలకు అందుబాటులోనికి తీసుకొచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ ఎం నవీన్ తో కలిసి నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం 5 ఇసుక రీచ్ లకు గాను నార్త్ వల్లూరు, రొయ్యూరు, చోడవరం, పడమటలంక 4 ఇసుక రీచ్ లలో 4.50 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను ప్రజలు తీసుకునీ వెళ్లడానికి అందుబాటులో ఉన్నదన్నారు.ఐదవ ఇసుక రీచ్ అయిన పాప వినాశనంలో 1.50 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక ఉన్నప్పటికీ అది ప్రస్తుతం టెండర్ల దశలో ఉందన్నారు. కొత్తగా ఈ సంవత్సరం ఏప్రిల్ నుండి వచ్చే సంవత్సరం మార్చి నెల వరకు సెమీ మెకనైజ్డ్ కొత్త ఇసుక రీచ్ లను గుర్తించాలని, రాబోయే అవసరాలను దృష్టిలో ఉంచుకొని 24 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను అందుబాటులోకి తేవడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా తనిఖీలు ముమ్మరం చేయాలని సూచించారు.పోలీసు, రెవెన్యూ, గనుల శాఖ అధికారులు గట్టి నిఘా ఉంచి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా సొంత అవసరాలకు ఇసుకను త్రవ్వకుండా నిరోధించాలన్నారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ వివి నాయుడు, గనులు భూగర్భ శాఖ ఏడి శ్రీనివాస్ కుమార్, మచిలీపట్నం ఇన్చార్జి ఆర్డీవో పోతురాజు, భూగర్భ జల శాఖ ఇన్చార్జి ఏడి చిరంజీవి, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ శ్రీనివాసరావు, గనుల శాఖ ఏ.జి.కొండారెడ్డి, ఆన్లైన్లో గుడివాడ, ఉయ్యూరు ఆర్డిఓ లు బాలసుబ్రమణ్యం, షారోన్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# చంద్రబాబుకు తలనొప్పిగా సొంత మనుషులు

విజయవాడ, జనవరి 12, (లక్ష్యం న్యూస్)

చంద్రబాబు నాయుడుకు ఇప్పుడు సొంత సామాజికవర్గంలోనే శత్రువులు ఎక్కువయ్యారు. ప్రత్యర్థులు చేసే విమర్శలను పెద్దగా పట్టించుకోవాల్సిన పనిలేదు. కానీ సొంత సామాజికవర్గం నేతలే చంద్రబాబు ప్రతి నిర్ణయాన్ని తప్పుపడుతుండటం ఆయనకు రాజకీయంగా ఇబ్బందులు తెచ్చిపెడుతుందనే చెప్పాలి. ఒకరకంగా చంద్రబాబు నాయుడుకు బయట శత్రువులతో కంటే ఇంట్లో శత్రువులతో యుద్ధం చేయాల్సిన పరిస్థితి ఈసారి కనిపిస్తుంది. ప్రధానంగా ఈసారి మాత్రం కమ్మ సామాజికవర్గం నేతలు మాత్రమే ఆయనను రాజకీయంగా ఇరకాటంలోకి నెడుతున్నారని చెప్పాలి. అందులో ప్రధానంగా వడ్డే శోభనాద్రీశ్వరరావు, ఏబీ వెంకటేశ్వరరావు, ముప్పవరపు వెంకయ్య నాయుడులు ఇటీవల చేస్తున్న వ్యాఖ్యలు ఇబ్బందికరంగా మారాయి.వడ్డే శోభనాద్రీశ్వరరావు మాజీ టీడీపీ నేత. చంద్రబాబు మంత్రివర్గంలో వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేశారు. ఇప్పుడు రాజకీయంగా విశ్రాంతి తీసుకుంటున్నారు. అయితేనేం రాజధాని అమరావతి విషయంలో చంద్రబాబు నిర్ణయాన్ని తప్పుపడుతున్నారు. చంద్రబాబు వ్యతిరేక మీడియాతో పాటు సోషల్ మీడియాలో కూడా వడ్డే ఇంటర్వ్యూలతో చెలరేగిపోతున్నారు. చంద్రబాబు రాజధాని పేరిట రైతులను నిలువునా ముంచుతున్నారంటూ వడ్డే శోభనాద్రీశ్వరరావు పదే పదే వ్యాఖ్యానిస్తున్నారు. తొలిదఫా ల్యాండ్ పూలింగ్ కు ఇచ్చిన రైతులు ఇబ్బందులను చూసైనా రెండో విడత భూ సమీకరణకు సహకరించవద్దంటూ రైతులకు వడ్డే శోభనాద్రీశ్వరరావు పిలుపు నిస్తున్నారు. పచ్చని పంటలు పండే భూములను సర్వనాశనం చేస్తున్నారని, కలల్లో చంద్రబాబు విహరిస్తున్నారని ఫైర్ అవుతున్నారు. మరో ఎయిర్ పోర్టు, మరో ఆరులేన్ల రహదారి అవసరమా? అని ప్రశ్నిస్తున్నారు.ఇక ఏబీ వెంకటేశ్వరరావు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇంటలిజెన్స్ చీఫ్ గా పనిచేశారు. తర్వాత పదవీ విరమణ చేశారు. కానీ ఈసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద పదవి వస్తుందని ఏబీ వెంకటేశ్వరరావు భావించారు. పోలీసు కార్పొరేషన్ ఛైర్మన్ గా నియమించారు. దానిని తీసుకునేందుకు ఏబీ వెంకటేశ్వరరావు ఇష్టపడలేదు. పైగా రాష్ట్రంలో కొత్త పార్టీ పెడతానని చెబుతున్నారు. అలాగే యాభై వేల ఎకరాలు తొలి విడత సేకరించిన భూమిని ఎవరెవరికిచ్చారో లెక్కలు చెప్పాలంటూ ఏబీ వెంకటేశ్వరరావు మీడియా ద్వారా నిలదీస్తున్నారు. ఇది కూడా చంద్రబాబుకు ఇబ్బందికరమే. ఇక మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఇటీవల మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణను తప్పుపట్టేలా మాట్లాడటం కూడా బాబు సర్కార్ ను ట్రబుల్ లోకి నెట్టింది. విద్య, వైద్యం మాత్రం ఉచితంగా పేదలకు అందించాలని, మిగిలిన పథకాలను రద్దు చేయాలంటూ వెంకయ్య నాయుడు చేసిన వ్యాఖ్యలు జగన్ తో పాటు చంద్రబాబుకు కూడా తగిలినప్పటికీ ఎక్కువ డ్యామేజీ చంద్రబాబుకే నంటున్నారు. అలా ఈ ముగ్గురు చేస్తున్న వ్యాఖ్యలు చంద్రబాబుకు ఇబ్బందులు తెచ్చిపెడుతున్నాయి

# భారతి సిమెంట్స్ పై గురి

ఒంగోలు, జనవరి 12, (లక్ష్యం న్యూస్)

ఏదైనా చెబితే హేతుబద్ధత ఉండాలి. అబద్ధం చెప్పినా నమ్మినట్టు ఉండాలి. కానీ ఈ విషయంలో జగన్మోహన్ రెడ్డి తరచూ ఫెయిల్ అవుతున్నారు. ఇటీవల మీడియా ముందుకు వచ్చి మళ్లీ అమరావతి పై లేనిపోని మాటలు మాట్లాడారు. ఇప్పుడిప్పుడే జగన్ విషయాన్నీ మరిచిపోతున్న అమరావతి రైతులను మళ్లీ కెలికారు. నది గర్భంలో అమరావతిని కడుతున్నారు అంటూ నిందలేశారు. అయితే రెండో విడత భూసేకరణకు దిగుతున్న ప్రభుత్వంపై అమరావతి రైతులు అసంతృప్తితో ఉన్నారు. జగన్ ఆ మాటలు అనేసరికి వారంతా తమ అసంతృప్తి తగ్గించుకున్నారు. తమ శాశ్వత శత్రువు జగన్మోహన్ రెడ్డి అని బలంగా నమ్మడం ప్రారంభించారు. డామిట్ కథ అడ్డం తిరిగింది అంటూ సజ్జల రామకృష్ణారెడ్డి ఎంట్రీ ఇచ్చారు. జగన్ మాటలను వక్రీకరించారని సంజాయిషి ఇవ్వడం ప్రారంభించారు. అమరావతి తో వదల్లేదు జగన్. ఏపీ నుంచి పరిశ్రమలు వెళ్లిపోతున్నాయని కూడా వ్యాఖ్యానించారు. అందులో భారతి సిమెంట్స్ గురించి ప్రస్తావించారు ఇప్పుడు అందరూ ఆశ్చర్యపోతున్నారు.జగన్ అధికారంలో ఉన్నప్పుడు చాలా కంపెనీలు పెట్టుబడుల పేరుతో ఏపీలో ఆస్తులు ఆక్రమించుకుంటాయి. జగన్ అధికారంలో లేకపోతే వాటి దగ్గర పెట్టుబడులకు డబ్బులు ఉండవు. అయితే పారిపోయిన పరిశ్రమల జాబితాలో జగన్మోహన్ రెడ్డి భారతి సిమెంట్స్ ను చేర్చడం చాలామంది ఆశ్చర్యానికి కారణం అయింది. ప్రభుత్వం వేధిస్తున్నందున తమ సంస్థను కూడా తరలిస్తామని జగన్ చెబుతున్నారు. అయితే ప్రభుత్వం అక్రమంగా ఆయన కేటాయింపు చేసుకున్న భూముల లీజు విషయంలో నోటీసులు మాత్రమే ఇచ్చింది. దానిని వేధింపులుగా భావిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. జగన్ అధికారంలో ఉన్నప్పుడే తన కుటుంబ సంస్థలకు నిబంధనలకు విరుద్ధంగా వేల కోట్ల రూపాయల విలువైన గనులను కట్టబెట్టారు. భారతి సిమెంట్స్ కు కేటాయించిన లీజుల్లో నిబంధనలను ఉల్లంఘించారని తేలడంతో.. కూటమి ప్రభుత్వం ఆ లీజులను రద్దు చేసేందుకు సిద్ధపడింది. దానిని పరిశ్రమలను తరిమివేయడం అంటారా?అసలు భారతి సిమెంట్స్ ఏర్పాటు అక్రమమని ఆరోపణలు ఉన్నాయి.. భారతి సిమెంట్స్ అసలు పేరు అది కాదు. రఘురాం సిమెంట్స్. 2004లో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత.. ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి ఆ కంపెనీని కొనుగోలు చేశారు. రఘురాం సిమెంట్స్ కంపెనీకి సున్నపురాయి లీజులు ఉన్నాయి. భారతి సిమెంట్స్ గా మారిన తర్వాత ఆ లీజులను ఆ కంపెనీ వాడుకుంది. ఇటువంటి పరిస్థితుల్లో గనుల విషయంలో కేంద్రం స్పష్టమైన పాలసీని తీసుకొచ్చింది. ఓ కంపెనీ పేరుతో లీజులు తీసుకొని.. మరో కంపెనీ టేక్ ఓవర్ చేస్తే లీజులు చెల్లవు అని స్పష్టం చేసింది. 2017లో అప్పటి టిడిపి ప్రభుత్వం రఘురాం సిమెంట్స్కు ఇచ్చిన ప్రాథమిక అనుమతిని కూడా రద్దు చేసింది.2019లో ఏపీలో అధికారం మారిన తర్వాత సీన్ చేంజ్ అయింది. కొన్ని రకాల న్యాయపరమైన అంశాలను తెరపైకి తెస్తూ లీజులను పునరుద్ధరించుకున్నారు. అయితే హైకోర్టు ఈ విషయంలో కొన్ని రకాల సూచనలు చేసిన పట్టించుకోలేదు. సరిగ్గా 2024 ఎన్నికలకు ముందు లీజులను పునరుద్ధరిస్తూ జీవోలు జారీచేశారు. దీనిపై కేంద్రానికి ఫిర్యాదు వెళ్ళింది. విచారణ చేయాలని రాష్ట్రానికి కేంద్రం లేఖ రాసింది. దీంతో అసలు విషయం బయటపడింది. రాష్ట్ర ప్రభుత్వం నోటీసులు ఇవ్వడంతో పరిశ్రమలను తరిమేస్తున్నారన్న ప్రచారం మొదలుపెట్టారు జగన్.

# రాజ్యసభ సీటు రేసు చర్చ

విజయవాడ, జనవరి 12, (లక్ష్యం న్యూస్)

కూటమిలో రాజ్యసభ సీటు రేసు చర్చకు దారితీస్తోంది. మరో నాలుగు నెలల్లో ఏపీలో నాలుగు రాజ్యసభ సీట్లు ఖాళీ కానున్నాయి. ఆ నాలుగు సీట్ల కోసం అటు టీడీపీ, ఇటు జనసేన, మరోవైపు బీజేపీలో ఎవరి ఎక్స్‌పెక్టేషన్స్ వాళ్లకు ఉన్నాయ్. టీడీపీలో అయితే పైరవీల పర్వం నెక్స్ట్ లెవల్‌లో నడుస్తోందట. ఈ ఏడాది మే-జూన్ మధ్య జరిగే రాజ్యసభ సభ్యుల ఎన్నికలపై అప్పుడే లాబీయింగ్ జోరుందుకుందట. ఖాళీ అయ్యే నాలుగు సీట్లను టీడీపీ, కూటమి పార్టీలే గెలుచుకునే అవకాశం ఉంది.ఏపీ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళ్ నత్వాని పదవీ కాలం 2026 జూన్ 21తో పూర్తి కానుంది. గతేడాది డిసెంబర్‌లో జరిగిన ఉపఎన్నికలో టీడీపీ తరఫున రాజ్యసభకు ఎన్నికైన సానా సతీష్ పదవీకాలం కూడా జూన్‌లోనే ముగుస్తుంది. వీళ్ల స్థానంలో నలుగురు నేతలు ఏపీ నుంచి రాజ్యసభకు ఎన్నిక కానున్నారు.అయితే మూడు పార్టీలు..నాలుగు సీట్లను ఎలా పంచుకుంటాయనేదే ఆసక్తికరంగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు సార్లు రాజ్యసభకు ఉప ఎన్నికలు జరిగాయి. తొలుత మూడు స్థానాలకు, ఆ తర్వాత ఒక స్థానానికి ఎన్నిక జరిగితే టీడీపీ, బీజేపీ చెరో రెండు సీట్లు తీసుకున్నాయి. కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న జనసేనకు ఇప్పటివరకు రాజ్యసభలో అడుగుపెట్టే అవకాశం దక్కలేదు. ఈ పరిస్థితుల్లో త్వరలో ఖాళీ కానున్న రాజ్యసభ ఎన్నికల్లో జనసేనకు ఓ సీటు కేటాయిస్తారని అంటున్నారు. జనసేనకు కేటాయించే రాజ్యసభ సీటులో లింగమనేని రమేష్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. మెగాస్టార్ చిరంజీవి పేరు కూడా పరిశీలనలో ఉందని..తన అన్నయ్యను పెద్దలకు సభకు పంపితే ఎలా ఉంటుందనేదానిపై పార్టీ ముఖ్యనేతలతో పవన్ చర్చలు జరుపుతున్నట్లు ఇన్‌సైడ్ టాక్.నాలుగింట్లో ఒకటి జనసేనకు పోతే మిగిలేది మూడు సీట్లు. త్వరలో రిటైర్ అయ్యే నలుగురు రాజ్యసభ సభ్యుల్లో ఒకరైన రిలయన్స్ సంస్థలకు చెందిన పరిమళ్ నత్వానీని మళ్లీ రాజ్యసభకు పంపాలని బీజేపీ ఆలోచనగా చెబుతున్నారు. సేమ్‌టైమ్ బీజేపీ ఇంకో సీటును కూడా కోరే అవకాశం ఉందన్న గుసగుసలు మొదలయ్యాయి. అదే గనుక జరిగితే..బీజేపీకి రెండు సీట్లు ఇస్తే టీడీపీకి దక్కేది ఒక్కటే సీటు. ఆ సీటులో కూడా గతేడాది డిసెంబర్‌లో జరిగిన ఉపఎన్నికలో టీడీపీ తరఫున ఎన్నికైన సానా సతీష్‌కే మళ్లీ రెన్యూవల్ చేస్తారని టాక్ వినిపిస్తోంది. దీంతో టీడీపీకి కొత్తగా ఒక్క రాజ్యసభ సీటు కూడా వచ్చే అవకాశం లేదన్న చర్చ జరుగుతోంది.టీడీపీలో చాలా మంది సీనియర్లు, గత ఎన్నికల్లో సీట్లు త్యాగం చేసిన లీడర్లు రాజ్యసభ రేసులో వెయిటింగ్‌లో ఉన్నారు. గత ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండిపోయిన గల్లా జయదేవ్, పొత్తుల్లో భాగంగా సీట్లు కోల్పోయిన దేవినేని ఉమా, పిఠాపురం వర్మ, జవహర్‌తో పాటు సీనియర్ నేత వర్ల రామయ్య, యనమల రామకృష్ణుడు, కంభంపాటి రామ్మోహన్‌రావు, టీడీ జనార్ధన్,



కనకమేడల రవీంద్రకుమార్, రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి..రాజ్యసభ బెర్తును ఆశిస్తున్న వారిలో ఉన్నారు. పెద్దల సభకు వెళ్లాలని ఆశపడుతున్న నేతలంతా టీడీపీకి, చంద్రబాబుకు సన్నిహితులు. పార్టీకి ఏదో విధంగా ఉపయోగపడిన వారే. కమ్మ, ఎస్సీ, బీసీ, రెడ్డి వర్గాల నుంచి ఆరేడుమంది రాజ్యసభ సీటు ఆశిస్తుండగా..తమకు దక్కే సీట్లపైనే టీడీపీ అధిష్టానం డైలమాలో ఉందట. ఎలాగైనా రెండు సీట్లు తీసుకుని ఒకటి సానా సతీష్‌కు రెన్యూవల్ చేయడంతో పాటు మరొక సీటు ఆశావహుల్లో ఎవరికో ఒకరికి ఇచ్చి మిగతా వారిని మండలి రేసులో పెట్టే ప్లాన్ చేస్తున్నారట చంద్రబాబు.

# రాజధాని రచ్చ

అమరావతి, జనవరి 12,(లక్ష్యం న్యూస్)

అమరావతి రాజధాని విషయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ , ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అవలంబిస్తున్న తీరు రాజకీయ వర్గాల్లోనే కాకుండా సామాన్య ప్రజల్లోనూ తీవ్ర చర్చకు దారితీస్తోంది. ఒక ప్రధాన రాజకీయ పార్టీ రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన కీలకమైన అంశంపై కాలక్రమేణా తన వైఖరిని మార్చుకుంటూ రావడం, ఆ పార్టీ రాజకీయ పరిపక్వతను , విశ్వసనీయతను ప్రశ్నార్థకం చేస్తోంది.రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సాక్షిగా అమరావతిని రాజధానిగా నిర్ణయించినప్పుడు, అప్పటి ప్రతిపక్ష నేతగా జగన్ మోహన్ రెడ్డి హృదయపూర్వకంగా ఆమోదం తెలిపారు. రాజధాని కనీసం 30 వేల ఎకరాల్లో ఉండాలి, అప్పుడే అది మహా నగరమవుతుంది అని ఆనాడు ఆయన చేసిన ప్రసంగాలు నేటికీ రికార్డుల్లో ఉన్నాయి. అయితే, అధికారంలోకి వచ్చిన తర్వాత అదే 33 వేల ఎకరాల సేకరణను తప్పుబట్టడం, దానిని ఒక రియల్ ఎస్టేట్ కుంభకోణంగా చిత్రించడం ప్రజల్లో మొదటి అనుమాన బీజాన్ని నాటింది. 2019 ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు కంటే గొప్పగా అమరావతిని నిర్మిస్తాం అని ప్రజలకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్, అనూహ్యంగా మూడు రాజధానుల నినాదాన్ని తెరపైకి తెచ్చారు. వికేంద్రీకరణ పేరుతో అమరావతిని కేవలం శాసన రాజధాని కే పరిమితం చేయడం వల్ల వేల సంఖ్యలో రైతులు రోడ్డున పడ్డారు. ఐదేళ్ల పాటు అభివృద్ధిని పూర్తిగా నిలిపివేసి, న్యాయస్థానాల్లో కేసులు వేస్తూ కాలయాపన చేయడం వల్ల రాజధాని ప్రాంతం ఒక శిథిలారణ్యంగా మారిందిమూడు రాజధానుల విధానానికి మద్దతు లభించలేదు. ఎన్నికల్లో మునుపెన్నడూ లేని విధంగా 11 సీట్లకు పడిపోయిన తర్వాత, వైసీపీ తన పంథాను మార్చుకున్నట్లు కనిపించింది. మళ్ళీ తాము కూడా అమరావతినే రాజధానిగా కొనసాగిస్తామని సజ్జల ప్రకటించారు. కానీ ఇప్పుడు కొత్తగా అమరావతిని నదీగర్భంలో కడుతున్నారంటూ జగన్ చేస్తున్న వ్యాఖ్యలు మరో కొత్త గందరగోళానికి తెరలేపాయి. రివర్ బేసిన్ అంటే ఏమిటో స్పష్టత లేకుండా ఇటువంటి ఆరోపణలు చేయడం కేవలం అభివృద్ధిని అడ్డుకోవడమేనని విమర్శలు వస్తున్నాయి. గతంలో ఇదే అమరావతిలో తన నివాసాన్ని నిర్మించుకున్నప్పుడు లేని పర్యావరణ ముప్పు, ఇప్పుడు ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటేనే కనిపిస్తోందా అని సామాన్య జనం ప్రశ్నిస్తున్నారు.రాజకీయాల్లో వ్యూహాలు మారవచ్చు కానీ, ఒక రాష్ట్ర మనుగడకు సంబంధించిన ప్రాజెక్టుపై విధానం మాటిమాటికీ మారకూడదు. జగన్ , వైసీపీ అనుసరిస్తున్న ఈ “యూ-టర్న్” రాజకీయం వల్ల ప్రజల్లో పార్టీ పట్ల నమ్మకం సడలుతోంది. ఒకసారి రాజధాని అని, మరోసారి కాదని, మళ్ళీ అవునని, ఇప్పుడు మునిగిపోతుందని చెప్పడం ద్వారా వైసీపీ తన సొంత కేడర్‌ను కూడా అయోమయంలో పడేస్తోంది. నిత్యం మాట తప్పను.. మడమ తిప్పను అని చెప్పే నాయకుడు, రాజధాని విషయంలో ఇన్నిసార్లు మాట మార్చడం ఆయన రాజకీయ జీవితంలో ఒక పెద్ద మైనస్‌గా మిగిలిపోయే ప్రమాదం ఉంది. ప్రజలు రాజకీయ పార్టీల నుంచి ఆశించేది స్థిరత్వం. ఈ గందరగోళం ఇలాగే కొనసాగితే, రాబోయే రోజుల్లో కూడా ప్రజల నుంచి సానుకూల స్పందన రావడం కష్టమే. ఇప్పటికైనా విమర్శల కోసం విమర్శలు మానేసి, నిర్మాణాత్మకమైన వైఖరిని అవలంబించడమే ఆ పార్టీకి శ్రేయస్కరం అనేది ఎక్కువ మంది భావన.

# ఉత్తరాంధ్రపై వైసీపీ గురి....

విశాఖపట్టణం, జనవరి 12,(లక్ష్యం న్యూస్)

ఉత్తరాంధ్రపై వైసీపీ స్పెషల్ ఫోకస్ పెట్టింది. రాష్ట్రంలో అత్యంత కీలకమైన, అతిపెద్ద నగరంగా ఉన్న విశాఖ పార్లమెంట్ సీటుపై అయితే అంతకు మించి కాన్సన్‌ట్రేషన్ పెట్టింది. వైసీపీ ఆవిర్భావం నుంచి..అక్కడ పూర్తి స్థాయి పట్టు సాధించలేకపోవడం ఫ్యాన్ పార్టీని కలవరపెడుతోందట. రాష్ట్రంలో అన్ని చోట్లా జెండా రెపరెపలాడినా, సాగర నగరం విశాఖలో మాత్రం పాతుకుపోవడం కుదరట్లేదట. 2019 ఎన్నికల్లో వైసీపీ ప్రభంజనంలో ట్రయాంగిల్ ఫైట్‌లో విశాఖ ఎంపీ సీటును వైసీపీ గెలిచినా సరే, అసెంబ్లీ స్థానాల్లో ఒక్కటి కూడా గెలవలేకపోయింది.ఇటీవల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విశాఖలో స్టేట్ లెవల్ రికార్డు స్థాయి మెజార్టీలు సాధించగా, వైసీపీ అభ్యర్థులు కనీస పోటీని ఇవ్వలేక చేతులేత్తేశారు. పరిస్థితి ఇలానే కొనసాగితే ఫ్యూచర్‌లో ఇక కోలుకునే పరిస్థితి ఉండదని వైసీపీ పెద్దలు ఆలోచనలో పడ్డారట. అందుకే విశాఖపై వైసీపీ ఫుల్ ఫోకస్ పెట్టిందని టాక్.పార్టీకి సవాల్‌గా మారిన విశాఖ ఎంపీ స్థానంలో ఇంచార్జ్‌గా బలమైన నేతను బరిలోకి దింపాలని వైసీపీ పకడ్బందీగా పావులు కదుపుతోందట. గత ఎన్నికల్లో వైసీపీ నుంచి విశాఖ ఎంపీ అభ్యర్థిగా..సీనియర్ నాయకుడు బొత్స సత్యనారాయణ సతీమణి బొత్స ఝాన్సీ పోటీ చేశారు. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా బలమైన నాయకురాలిగా ఉన్న ఆమెను పార్టీ బరిలో నిలిపితే గౌరవ ప్రదమైన ఓట్లను కూడా సాధించలేకపోయారు. కనీసం 30 శాతం ఓట్లను కూడా సాధించలేక చితికిలపడ్డారు.గత ఎన్నికల ఫలితాల తర్వాత బొత్స ఝాన్సీ సొంతూరు విజయనగరం జిల్లాకు మాత్రమే పరిమితమై, విశాఖ వైపు కన్నెత్తి చూడటం మానేశారు. గత కొన్నాళ్లుగా విశాఖకు చెందిన అంశాలపై రాజకీయంగా రచ్చ రచ్చ జరుగుతున్నా సరే ఆమె ఎక్కడా కనపడట్లేదు. పోనీ విజయనగరంలోనైనా సరే పార్టీ యాక్టివిటీలో ఆమె వాయిస్ ఎక్కడా వినిపించడం లేదు. అయితే బొత్స ఝాన్సీ ఇప్పుడు విశాఖ ఎంపీ స్థానంలో బాధ్యతలు చేపట్టడానికి సముఖంగా లేరని తెలుస్తోంది. పార్టీ అధిష్టానం కూడా ఇదే అంశాన్ని గ్రహించిందట. దీంతో విశాఖ పార్లమెంట్ పరిధిలో పార్టీని బలోపేతం చేసేలా బలమైన నాయకుడి కోసం టార్చ్ ఆన్ చేసి సెర్చ్ చేస్తోందని టాక్.స్టీల్ సిటీ విశాఖలో పార్టీకి ఉక్కు లాంటి నేత కోసం వైసీపీ పెద్దలు వెతుకాలట మొదలుపెట్టారట. ఎంత సెర్చ్ సరే సరైన ఆప్షన్ కనబడట్లేదంటున్నారు. దీంతో సరికొత్త ప్లాన్ దిశగా పార్టీ పెద్దలు అడుగులు వేస్తున్నట్లు రాజకీయవర్గాల్లో ప్రచారంలో ఉంది. మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ను రాబోయే ఎన్నికల్లో విశాఖ ఎంపీగా పోటీ చేయించే ప్లాన్ చేశారట. కానీ గుడివాడ అమర్‌నాథ్ ఎట్టి పరిస్థితుల్లో ఎంపీగా పోటీ చేయనని..తనకు స్టేట్ పాలిటిక్స్ అంటేనే ఇష్టమంటున్నారట. మళ్లీ ఎమ్మెల్యేగా గెలిచి క్యాబినెట్‌లో అడుగు పెట్టాలనేది ఆయన కల అంటున్నారు. దీంతో గతంలో విశాఖ పార్లమెంట్‌కు వైసీపీ నుంచి ఎన్నికైన రియల్ ఎస్టేట్ వ్యాపారి ఎంవీవీ సత్యనారాయణనే ప్రస్తుతానికి బెస్ట్ ఆప్షన్‌గా భావిస్తున్నారట.గత ఎన్నికల్లో విశాఖ ఈస్ట్ నుంచి అసెంబ్లీకి పోటీ చేసి ఓడిపోయిన ఆయన్ను తిరిగి రీయాక్టివేట్ చేయడం ద్వారా క్యాడర్‌కు మంచి సంకేతాలు పంపాలన్నది వైసీపీ ప్లాన్ అంటున్నారు. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత ఎంవీవీ కూడా ఎక్కడా యాక్టీవ్‌గా కనిపించడం లేదు. పొలిటికల్‌గా పూర్తిగా సైలెంట్ అయిపోయారు. తన వ్యాపార, వ్యవహారాలను మాత్రమే చక్కబెట్టుకుంటున్నారు. వైసీపీకి అంటీముట్టనట్లుగా ఉంటూ..పార్టీని గాలికి వదిలేశారు. అయినా ఆయనపై అధిష్టానం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. పైగా పార్టీ అధినేత జగన్‌తో జరిగే ప్రతీ సమావేశానికి ఎంవీవీకి ఇప్పటికీ ఆహ్వానం పంపుతూనే ఉన్నారట.ఆయన పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకున్నా..వైసీపీ పెద్దలు మాత్రం ఆయన్ను దూరం పెట్టినట్లు కనిపించడం లేదు. దీంతో ఇప్పుడు ఎంవీవీని యాక్టివేట్ చేస్తే విశాఖ ఎంపీ సీటుతో పాటుగా ఈ పరిధిలోని అసెంబ్లీ స్థానాల్లోని క్యాడర్‌కు ఊపు వస్తుందని పార్టీ అగ్రనేతలు భావిస్తున్నారట. కూటమి అధికారంలోకి రాగానే ఎంవీవీకి చెందిన హయగ్రీవ ప్రాజెక్ట్స్, సిరిపురంలోని ఎంవీవీ పీక్ వంటి భారీ నిర్మాణాలపై కన్నెర్ర చేసింది. దీంతో ఎంవీవీ పొలిటికల్‌గా అండర్ గ్రౌండ్‌లోకి వెళ్లిపోయారు. ఇప్పుడు వైసీపీ పెద్దలు ఆయన్ను రియాక్టివేట్ చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలకు ఎంవీవీ గ్రీన్‌సిగ్నల్ ఇస్తారా..లేక కూటమి పవర్‌లో ఉందని మొహం చాటేస్తారా..అన్నది క్లారిటీ రావాలంటే మరికొన్నాళ్లు ఆగాల్సిందే.

# వరప్రసాద్ గారు... హిట్టు కొట్టేసినట్టే

హైదరాబాద్, జనవరి 12, (లక్ష్యం న్యూస్) :ఏంది బాసూ సంగతీ అద్దిరిపోద్ది సంక్రాంతి.. ఏంది వెంకీ సంగతీ ఇరగ్గదీద్దాం సంక్రాంతీ' అంటూ థియేటర్స్ సంక్రాంతి విందు భోజనం వడ్డించడానికి వచ్చేశారు చిరు, వెంకీలు. సినిమా మొదలైన ఫస్ట్ సీన్ నుంచి శుభం కార్డు పడే వరకూ చిరంజీవి స్టైల్, స్వాగ్, ఎప్పీరియన్స్, లుక్స్ చూసి ఫ్యాన్స్ ఖచ్చితంగా ఒక 10 సార్లు అయినా బాస్ ఈజ్ బ్యాక్ అనుకొని ఉంటారు. సినిమా స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకూ ప్రతి ఫ్రేమ్‌లోనూ చిరంజీవే కనిపించేట్టుగా రావిపూడి రచించిన మెగా స్వేగ్ బుక్ అంటే 'మనం శంకరవరప్రసాద్ గారూ'.'భోళా శంకర్' లాంటి భారీ డిజాస్టర్ తర్వాత బాస్.. సంక్రాంతికి వస్తున్నాం లాంటి భారీ బ్లాక్‌బస్టర్ తర్వాత అనిల్ రావిపూడి కలిసి చేసిన సినిమా 'మన శంకరవరప్రసాద్ గారు'. నిజానికి మెగాస్టార్ సినిమాల్లోకి రీఎంట్రీ ఇచ్చిన తర్వాత ఇప్పటివరకూ ఆరు సినిమాలు పడ్డాయి. ఇందులో ఖైదీ నంబర్ 150, వాల్తేరు వీరయ్య సినిమాలు బాస్‌కి సక్సెస్ ఇచ్చాయి కానీ ఫ్యాన్స్‌కి మాత్రం ఆకలి తీర్చలేదు. మరి గతేడాది వెంకీకి కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్ ఇచ్చిన అనిల్ రావిపూడి ఈ ఏడాది మెగాస్టార్‌కి కూడా అదే ఫీట్ రిపీట్ చేశారా? అలాంటి పక్కా పండగ బొమ్మ దింపారా లేదా అనేది రివ్యూలో చూద్దాం.ఏదైనా సినిమా హిట్ ఆర్ ఫ్లాప్ అని డిసైడ్ చేసే మెయిన్ పాయింట్లలో 'కథ, కథనం' రెండూ చాలా ముఖ్యమైనవి. అందులోనూ కథ సినిమాకి ఎప్పుడూ ప్రాణం. అయితే అనిల్ రావిపూడి సినిమాల్లో కథ, కథలో లాజిక్స్ కంటే స్క్రీన్‌ప్లే, అంతకుమించిన ఓ మ్యాజిక్ ఉంటుంది. ఇది ఆయన ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా నిజం. ఎందుకంటే ఇప్పటివరకూ ఆయన తీసిన ఏ సినిమా చూసినా కథలో పెద్దగా ఫ్రిక్షన్, మలుపులు అలాంటివేం ఉండవ్. కానీ ఆడియన్స్‌ని థియేటర్లకి రంపించే మ్యాజిక్ మాత్రం ఖచ్చితంగా ఉంటుంది. ఇప్పుడు 'మన శంకరవరప్రసాద్ గారు'తో అదే రిపీట్ చేశారు అనిల్.ఈ సినిమా కథేంటి అంటే రెండే ముక్కల్లో చెప్పేయొచ్చు. నేషనల్ సెక్యూరిటీ ఆఫీసర్ అయిన శంకరవరప్రసాద్ (చిరంజీవి).. మోస్ట్ సక్సెస్‌ఫుల్ బిజినెస్ ఉమెన్ అయిన శశిరేఖ (నయనతార)ని తొలిచూపులోనే ఇష్టపడతాడు.. ఇక అదే ఇష్టం ఆమెకి కూడా కలగడంతో టపీటపీమని మూడు ముళ్లూ పడిపోతాయి. ఒక డ్యూయెట్ పడేలోపు ఇద్దరికీ ఇద్దరు పిల్లలు పుట్టేస్తారు. అయితే తన ఆస్తి, ఐశ్వర్యం అన్నీ వదిలేసి ప్రసాద్‌తో తన కూతురు వెళ్లిపోయిందనే కోపంతో శశిరేఖ తండ్రి జీవీకే (సచిన్ ఖేడేకర్) అల్లుడు-కూతుర్ని తన కుట్రలతో విడదీసి డైవర్స్ ఇప్పించేస్తాడు.అలా పిల్లలకి ఆరేళ్లపాటు దూరమైన మన ప్రసాద్.. వాళ్లకి ఎలా దగ్గరయ్యాడు.. తిరిగి తన శశిరేఖని ఎలా కలుసుకున్నాడు.. ఈ ఫ్యామిలీ కథ ఎలా సుఖాంతమైంది అనేదే మిగిలిన కథ. ఇక ఈ కథలో వెంకీ గౌడ (వెంకటేష్) పాత్ర ఏంటి..? శశిరేఖని, ఆమె పిల్లల్ని ఎవరు చంపాలనుకున్నారు? అనేది తెరపై చూడాల్సిందే.ఓవైపు కామెడీని మరోవైపు హీరోయిజాన్ని అవలీలగా మోస్తూ ఒకప్పుడు మనం చూసిన అదే మెగాస్టార్‌లా.. వింటేజ్ చిరంజీవిలా బాస్ కనిపించారు. ముఖ్యంగా ఆయన ఇందులో పండించిన కామెడీ మాత్రం జై చిరంజీవ, అందరివాడు లాంటి సినిమాల్ని మరోసారి గుర్తుచేస్తాయి. రీఎంట్రీ తర్వాత చిరంజీవికి ఇది సాలిడ్ సినిమా అని బల్లగుద్ది చెప్పొచ్చు. ఇక డ్యాన్స్ అంటే బాస్ గురించి ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. హుక్ స్టెప్ పాటలో చిరు వేసిన స్టెప్పులకి ఫ్యాన్స్ విజిల్స్ వేయడం పక్కా. అలానే ఎమోషనల్ సీన్లలో కూడా చిరు చాలా రోజుల తర్వాత తన మార్క్ చూపించారు. పిల్లల్ని కలుసుకోవాడానికి వెళ్లినప్పుడు.. 'మా నాన్న అంటే మీలా ఉండాలి' అని కన్నకూతురు అన్నప్పుడు చిరు కళ్లలో నుంచి కారే కన్నీటిబొట్లు కనిపించకుండా పలికించిన భావోద్వేగాలు ఆయన నటనకు మరోసారి అద్దంపట్టాయి. ఫాదర్ సెంటిమెంట్ సీన్లు ఫ్యామిలీ ఆడియన్స్‌కి బలంగా ఎక్కేస్తాయి.ఇక చిరుకి జోడీగా శశిరేఖ పాత్రలో నయనతార చూడటానికి చాలా అందంగా కనిపించారు. ఆమె ఈ సినిమాలో కనిపించినంత స్టైలిష్‌గా ఈ మధ్య కాలంలో అయితే ఏ మూవీలోనూ కనిపించలేదు.

# సమ్ థింగ్ స్పెషల్ గా పవన్





కాకినాడ, జనవరి 12, (లక్ష్యం న్యూస్)

పొత్తు కుదుర్చడంలో ఆయనదే కీరోల్. ఇంకో పది, పదిహేనేళ్లు కలిసే ఉంటామని చెప్తున్నది కూడా ఆయనే. ఎవరెన్ని కుట్రలు చేసినా కూటమి ఒకటిగానే ఉంటుందని.. జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పదే పదే చెప్తున్నారు. కూటమి లాంగ్ లీవ్ అంటూ పవన్ స్టేట్‌మెంట్ ఇవ్వడం ఇదే మొదటి సారి కాదు. అయినా ఈసారి పిఠాపురం వేదికగా పవన్ చేసిన వ్యాఖ్యలు అయితే సమ్‌థింగ్ స్పెషల్‌గా మారాయి. ఇంటా, బయటా అందరికీ ఓ సంకేతం పంపించేలా ఆయన చేసిన ప్రకటన ఇప్పుడు పెద్ద చర్చకు దారితీస్తోంది. నిజానికి కూటమి విషయంలో చంద్రబాబు కంటే ముందే పవన్ ఓపెన్ స్టేట్‌మెంట్లు ఇస్తూ వస్తున్నారు. తాము కలిసే ఉంటామని.. ఇంకో 15ఏళ్లు చంద్రబాబే సీఎంగా ఉండాలని చెప్తూ వస్తున్నారు. అయితే ఈ సారి పవన్ చేసిన వ్యాఖ్యలు సొంత పార్టీ నేతలను ఉద్దేశించే అన్న చర్చ జరుగుతోంది. జనసేనలో కొందరు నేతలు.. టీడీపీ, బీజేపీ నేతలతో కలిసి ముందుకు సాగకపోవడంతో పాటు.. అలయన్స్‌కు భంగం కలిగించేలా బిహేవ్ చేస్తున్నారట. అక్కడక్కడ సమస్యలు ఉన్నాయని..వాటిని పెద్దగా చేసి చూపించే ప్రయత్నం జరుగుతోందనేది పవన్ దృష్టికి వచ్చిందట. దీంతో సమయం సందర్భంగా చూసి మరీ.. పిఠాపురం వేదికగా.. అటు రాజకీయ ప్రత్యర్థులకు.. ఇటు సొంత పార్టీ జనసేన నేతలకు పవన్ క్లియర్ కట్ ఇండికేషన్ ఇచ్చారని టాక్ నడుస్తోంది. చంద్రబాబుకు, తనకు మధ్య మంచి సయోధ్య ఉందని కూడా పవన్ స్పష్టం చేశారు. ఇద్దరి మధ్య ఎలాంటి విభేదాలు, గ్యాప్‌లు లేవని చెప్పుకొచ్చారు పవన్.సేమ్‌టైమ్ పిఠాపురంలో కొందరు చేస్తున్న కుట్రలు ఫలించవంటూ.. తమ రాజకీయ ప్రత్యర్థులను గట్టిగానే టార్గెట్ చేశారు పవన్. గత ప్రభుత్వం కేవలం బూతులు తిట్టడం, అక్రమ కేసులు పెట్టడంపైనే దృష్టి పెట్టిందని, ఇప్పుడు పిఠాపురంలో మళ్లీ అదే పద్ధతులను అమలు చేయాలని చూస్తున్నారని ఫైరయ్యారు. పులివెందులలో సొంత బాబాయిని చంపినా అది వార్త కాదు, కానీ పిఠాపురంలో చిన్న పిల్లల గొడవ పడితే దానికి కులమతాల రంగు పులిమి రచ్చ చేస్తారా అంటూ విమర్శించారు. పిఠాపురంలో అశాంతి సృష్టించాలని చూస్తే, ఇక్కడే కూర్చునే అరాచక శక్తులను ఏరివేస్తానంటూ గర్జించారు సేనాని. తనను మెత్తని మనిషిగా భావించి నెత్తికెక్కాలని చూడొద్దన్న పవన్.. గొడవ పెట్టుకోవాలంటే తాను కూడా సిద్ధమేనంటూ సవాల్ చేసి మరింత ఇంట్రెస్టింగ్ చర్చకు దారి తీశారు. కూటమిని వీక్ చేసేందుకు కొందరు కుట్రలు చేస్తున్నారని, అలాంటి ప్రయత్నాలు చేసేవారు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఏపీలో టీడీపీ, బీజేపీ.. కూటమి ఏర్పాటులో జనసేన అధినేత పవన్ కీరోల్ ప్లే చేశారనేది ఓపెన్ సీక్రెట్. ఈ విషయంపై పవన్ కూడా పలుసార్లు క్లారిటీ ఇచ్చారు. అదే పవన్ కల్యాణ్ ఇప్పుడు కూటమి లాంగ్ లీవ్ అని పదేపదే చెప్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెక్స్ట్ డే నుంచే పవన్ ఈ స్లోగన్‌ను బలంగా వినిపిస్తున్నారు. చాలాకాలం పాటు కూటమి అధికారంలో కొనసాగాలని, అనుభవం ఉన్న చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షిస్తున్నారు. లేటెస్ట్‌గా పిఠాపురంలో జరిగిన సంక్రాంతి వేడుకల్లో కూడా ఆయన ఇదే అంశాన్ని మరోసారి గుర్తు చేయడం ఆసక్తికరంగా మారింది.రాజకీయ ప్రత్యర్థులు అధికార పక్షాన్ని బలహీనపర్చాలని కోరుకోవడం, ప్రయత్నించడం కామనే. ఈ క్రమంలో గతంలోనే వైసీపీకి తేల్చి చెప్పారు పవన్. మీరెన్ని ప్రయత్నాలు, కుట్రలు చేసినా కూటమిని విడదీయలేదరని గతంలోనే పలుసార్లు ఓపెన్ స్టేట్‌మెంట్లు ఇచ్చారు. అయితే ఈ సారి పవన్ వార్నింగ్‌లు మాత్రం బయటి వాళ్లకంటే..సొంత పార్టీ నేతలకే ఎక్కువ తాకుతున్నాయట. కూటమిలో ఉన్న మూడు పార్టీల మధ్య పైస్థాయిలో సఖ్యత ఉన్నా, గ్రౌండ్ లెవెల్‌లో సమన్వయం లోపించిందన్న ప్రచారం ఉంది. అక్కడక్కడ లీడర్ల ఆధిపత్య పోరు, హవా చూపించాలన్న ప్రయత్నాలతో ఐక్యతకు ముప్పుగా మారొచ్చన్న ఆందోళన ఉంది. ఈ క్రమంలోనే కిందిస్థాయి కార్యకర్తలు, నేతలకు క్లియర్ కట్ ఇండికేషన్ పంపించేందుకే పవన్ ఇలాంటి స్టేట్‌మెంట్ ఇచ్చారంటున్నారు.

ఆ రెండు జిల్లాలు...

రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో కూటమి నేతల మధ్య విభేదాలున్నాయి. టీడీపీ అత్యధిక స్థానాల్లో గెలిచింది. జనసేన కేవలం 21 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. 175 నియోజకవర్గాల్లో 21 నియోజకవర్గాలంటే లెక్కలో పెద్ద అంకె కాదన్నది అందరికీ తెలుసు. కానీ పవన్ కల్యాణ్ మాత్రం ఆ ఇరవై ఒక్క నియోజకవర్గాలు మాత్రమే కాకుండా మిగిలిన నియోజకవర్గాల్లో కూటమి నేతల మధ్య నెలకొన్న విభేదాలను గురించి పెద్దగా పట్టించుకోవడం లేదు. ఒకరకంగా చెప్పాలంటే పవన్ కల్యాణ్ ఎప్పటిలాగానే ఆ రెండు జిల్లాలకే పరిమితమయి తన రాజకీయాలు చేసే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. పవన్ కల్యాణ్ తరచూ తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలతో పాటు అప్పుడప్పుడు గిరిజన ప్రాంతాలకు వెళ్లి వస్తున్నారు.కూటమి నేతల మధ్య విభేదాలను పరిష్కరించుకోవడానికి ఎన్నికల ముందు నుంచే అన్ని పార్టీలతో కలసి సమన్వయ కమిటీని ఏర్పాటు చేసుకున్నాయి. రాష్ట్ర స్థాయిలో ఒకటి, జిల్లా స్థాయిలో మరొక సమన్వయ కమిటీలు ఏర్పడ్డాయి. కానీ రెండేళ్లవుతున్నప్పటికీ ఈ జిల్లా సమన్వయ కమిటీ కానీ, రాష్ట్ర స్థాయి సమన్వయ కమిటీ కానీ కలసి కూర్చుని చర్చించలేదు. విభేదాలపై దృష్టి పెట్టలేదు. ఎన్నికలకు ఇంకా సమయం ఉందని పవన్ కల్యాణ్ అనుకుంటూ ఉండవచ్చు. కానీ అప్పటికి నేతల మధ్య గ్యాప్ పెరిగి పూడ్చలేనంతగా తయారవుతుందని, మొగ్గలోనే విభేదాలను తుంచేస్తే కూటమి పదికాలాల పాటు పదిలంగా ఉంటుందన్న సూచనలు వెలువడుతున్నాయి. గ్యాప్ పెరిగే కొద్దీ పార్టీని వీడే వారి సంఖ్య కూడా ఎక్కువవుతుందన్న విషయాన్ని గ్రహిస్తే మంచిది.

# జాతీయస్థాయిలో వైసీపీకి తగ్గిన బలం!



గుంటూరు, జనవరి 12, (లక్ష్యం న్యూస్)

జాతీయ స్థాయిలో సైతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభావం తగ్గుతోంది. మొన్నటి ఎన్నికల్లో ఆ పార్టీకి ఘోర పరాజయం ఎదురైంది. కేవలం నలుగురు ఎంపీలు మాత్రమే గెలిచారు ఆ పార్టీ నుంచి. 175 అసెంబ్లీ స్థానాలకు గాను 11 చోట్ల మాత్రమే ఆ పార్టీ గెలిచింది. అయితే రాష్ట్రంలో శాసనమండలిలో, కేంద్రంలో రాజ్యసభలో ఆ పార్టీకి బలం ఉండేది. ఏపీలో అధికార పార్టీ కంటే ఎక్కువగా ఆ రెండు చోట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలం ఎక్కువ. 2024 ఎన్నికల ఫలితాలు వచ్చేసరికి ఏపీ శాసనమండలిలో ఆ పార్టీ బలం 38. రాజ్యసభలో 11 మంది ఎంపీలు ఉండేవారు. అయితే రాజ్యసభలో టిడిపికి కనీస ప్రాతినిధ్యం లేకపోయేది. మండలిలో సైతం ఓ పదిమంది ఎమ్మెల్సీలు మాత్రమే ఉండేవారు. అయితే ఇప్పుడు ఆ రెండు చోట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలం తగ్గిపోవడం విశేషంశాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి 38 మంది ఎమ్మెల్సీలు ఉండేవారు. అయితే క్రమేపి ఆ సంఖ్య తగ్గుతోంది. ఓ ఆరుగురు ఎమ్మెల్సీలు రాజీనామా చేశారు. కూటమి పార్టీలో చేరారు. అయితే మండలి చైర్మన్ గా ఉన్న మోసేన్ రాజు వారి రాజీనామాలను ఆమోదించలేదు. పెండింగ్ లో పెట్టారు. లేకుంటే ఓ పదిమంది ఎమ్మెల్యేల సంఖ్య తగ్గేది. కూటమి పార్టీల ప్రాతినిధ్యం పెరిగేది. ఉపాధ్యాయులతో పాటు స్థానిక సంస్థల కు సంబంధించి ఎమ్మెల్సీలతో సమాన బలం వచ్చేది. అదే జరిగితే మండలి చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టి పదవి నుంచి దించేసేది టిడిపి. అందుకే శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంకా బలం చాటుతోంది.మరోవైపు రాజ్యసభలో సైతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం నాలుగుకు పడిపోనుంది. 2024 ఎన్నికల ఫలితాలు నాటికి రాజ్యసభలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం 11. కానీ ఆ పార్టీ నుంచి మోపిదేవి వెంకటరమణ, బీదా మస్తాన్రావు, ఆర్ కృష్ణయ్య బయటకు వచ్చేసారు. రాజ్యసభ పదవులకు రాజీనామా చేశారు. దీంతో వైసిపి బలం 8 కి పడిపోయింది. మరోవైపు విజయసాయి రెడ్డి సైతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. ఆ పార్టీ ద్వారా వచ్చిన రాజ్యసభ పదవిని వదులుకున్నారు. దీంతో వారి బలం ఏడుపు పడిపోయింది. మరోవైపు ఈ జూన్ నాటికి వైసీపీకి చెందిన ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమల్ నత్వాని పదవీ విరమణ చేస్తారు. వారితో పాటు టిడిపికి చెందిన సానా సతీష్ సైతం పదవీ విరమణ చేస్తారు. అయితే వైసీపీకి ఎప్పటి వరకు ఉన్న ఏడుగురు ఎంపీలు.. నలుగురు గా మిగలనన్నారు. దీంతో ఆ పార్టీ బలం పూర్తిగా తగ్గిపోయినట్టు అవుతుంది. రాష్ట్రంలో ఎమ్మెల్సీల తో పాటు కేంద్రంలో రాజ్యసభ సభ్యులు తగ్గడం మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా లోటు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO